ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 11-03-2026 పేజీలు : 16

కొల్లాపూర్‌లో 640 గ్రాముల గంజాయి పట్టివేత!

- 2 మోటార్ సైకిల్ వాహనాలను 6 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసిన పోలీసులు
- ఏడుగురు గంజాయి బ్యాచ్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- మీడియా ముందు వివరాలను వెల్లడించిన నాగర్కర్నూల్ డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు

కొల్లాపూర్ మార్చి 10 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో చుక్కాయిపల్లి రోడ్డు లో ఇద్దరు వ్యక్తులు బైక్లపై గంజాయిని తరలిస్తున్నారని కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్ కు అందిన ముందస్తు సమాచారం మేరకు కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్, పోలీసులు ప్రత్యేక నిఘాతో బైకులపై గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు మరో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు.

15 పేజీలో...

పశువులకు వ్యాధులు సోకకుండా ఉచిత ఎఫ్ఎండి టీకాలు వేయించాలి

పాల ఉత్పత్తి పెంచడానికి రైతులంతా పాడి సంపద పెంచాలి

బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 10: ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం పోతారం (ఎస్) గ్రామంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణకు ఎఫ్ఎండి టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

13 పేజీలో...

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం

- అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

15 పేజీలో...

పశు సంరక్షణ ప్రతీ ఒక్కరి భాధ్యత

-పట్టణం లోని ప్రతీ పశువుకి గాలికుంటు టీకా వేయించాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

కోదాడ, మార్చి 10 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో సామూహిక గాలికుంటు వ్యాధి నివారణకి ఉచిత టీకా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పశువుల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా 8 వ విడత కార్యక్రమం తేదీ 10-03-2026 నుండి 09-04-2026 వరకు నిర్వహిస్తుండగా జిల్లాలో టీకా ప్రారంభోత్సవం కార్యక్రమం ఈరోజు మన కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాల లో ఏర్పాటు చేసి ప్రారంభింపజేయడం సంతోషకరం అన్నారు.

12 పేజీలో...

పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే వేముల వీరేశం

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై నకిరేకల్ నియోజకవర్గ సన్నాహక సమావేశం
- ఉగాదికి ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు నిర్వహించాలి: కలెక్టర్ చంద్రశేఖర్
- హెల్మెట్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధరించాలి:ఎస్పీ శరత్ చంద్ర పవర్

17 పేజీలో...

బడ్జెట్ లో బీసీలకు 50వేల కోట్లు కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

17 పేజీలో...

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

16 పేజీలో...

కాలేజీలకు నిధులు మంజూరు పట్ల హర్షం

- సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస రెడ్డి

వెంకటాపురం (నూగూరు) మార్చి 10 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రంలో 24 జూనియర్ కాలేజీల కు కొత్త భవనాలు నిర్మాణం కొరకు 593 కోట్ల రూపాయలు నిధులు 60% కేంద్ర ప్రభుత్వం, 40% రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు మంజూరు పట్ల బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు, సుప్రీంకోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాస రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజక వర్గంలో ఉన్న వెంకటాపురం (నూగూరు)మండలం లో మంజూరు చేసిన నూతన జూనియర్ కాలేజీ భవనాల నిర్మాణం కొరకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయాలని వెంకటాపురం గ్రామ పుర ప్రముఖులు, గ్రామ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తున్న పిట్టా శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వం ,రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు సీతక్క , తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పంపినట్లు తెలిపారు. వెంకటాపురం మండలం పూర్తి స్థాయి గిరిజన ప్రాంతాల్లో నిధులు మంజూరు చేసి విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వెంకటాపురం మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల వద్ద నూతన భవనాల నిర్మాణం లేకపోవడం వలన విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని , హాస్టల్ వసతి ,భోజన సౌకర్యం కల్పించాలని క్రీడల కొరకు ఉన్నత ప్రమాణాలతో క్రీడ స్థలం ఏర్పాటు చేయాలని వెంకటాపురం గ్రామం అభివృద్ధి కోసం వివిధ రకాలు గా ప్రయత్నాలు చేస్తున్న పురప్రముఖులు పిట్టా శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

పెన్ పహాడ్, మార్చి 9(విజన్ ఆంధ్ర) : పెన్ పహాడ్ మండల పరిధిలోని ఎల్లప్పకుంట తండ పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యాబోధన చేయడం పట్ల తండ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గుగులోత్ జాన్సన్, కలెక్టర్‌గా గుగులోత్ వైష్ణవి, జిల్లా విద్యాశాఖాధికారిగా బానోతు విగ్నేష్, మండల విద్యాధికారిగా బానోతు దీక్షిత్, ప్రధానోపాధ్యాయులుగా బదావత్ భానుశ్రీ, గన్ మెన్‌గా వాం కుడోత్ చాణక్య, ఉపాధ్యాయులుగా వాశీకుడోత్ తనుశ్రీ, గుగులోత్ రేవన్, బానోతు హర్షశ్రీలు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యాల వినోద్ మాట్లాడుతూ, స్వపరిపాలన కార్యక్రమం ద్వారా విద్యార్థులు మానసిక ఆనందం తో పాటు, ఉపాధ్యాయుల భాధ్యతలను స్వయంగా తెలుసుకుంటారని తెలిపారు. సహా ఉపాధ్యాయులు షేక్ మాసూద్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ చైర్మన్ పత్తిపాక ఉమ, సభ్యులు గుగులోత్ జాన్, గుగులోత్ బలరాం, పార్వతి, స్వాతి, విజయ, నీలమ్మ, బుజ్జి, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల స్వీకరణ...

విజయవంతం చేయాలి...

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్...

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ నెల 12న గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరణ మహోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరిమి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో అరుణ్ కుమార్ ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వము, రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ జాలాలు లేకుండా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి, మానకొండూరు నియోజకవర్గ ప్రజల్లో నిలిచిపోయారని, ఎమ్మెల్యేగా వైద్యునిగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల గుండెల్లో నిలిచిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు గుర్తించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియామకము చేశారని, అధ్యక్షునిగా నియామకము చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ ఈ నెల 12వ తేదీన తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు పట్టణంలోని తెలంగాణ భవనంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని ఈ పదవి బాధ్యతల మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనుబంధ సంఘాల నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆడెపు అజయ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య, జిల్లా నాయకులు బండారి తిరుపతి, డిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్లు కన్కం విద్యాసాగర్, వినోద్, నాయకులుమహేష్, భూమా ప్రవీణ్, ఆరేపెల్లి ఓదెలు,కొమురయ్య, గాజుల మల్లయ్య, మ్యకల సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల సర్పంచ్ ల సమావేశం నిర్వహించిన ఎంపిడిఓ

నిర్మల్. మార్చ్ 10 (విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని సర్పంచ్ లకు ఎంపిడిఓ రాధా రాథోడ్ సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక-99 రోజుల ప్రణాళికలో భాగంగా ఆయా గ్రామాల సర్పంచులకు సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో ఎంపీడీవో గారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో పారిశుద్ధ పనులు, తాగునీటి సమస్య, ఇథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేయుటకు జాబితాను సిద్ధంగా చేయాలని, అంగన్వాడి భవనాలు ప్రభుత్వ పాఠశాలలు రోడ్డు మరమ్మత్తులను గుర్తించి నివేదిక అందించాలని ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలియజేయడం జరిగింది.

పోతుగల్ పిహెచ్సిలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిధిలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా నేడు (బుధవారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఫీజా తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, డెంటల్, ఆప్తాల్మాలజీ వంటి విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు ఇవ్వనున్నారు.ముస్తాబాద్ మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచించారు. అలాగే మండలంలోని ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య బృందం కోరింది.

నిరుపేదకు అండగా కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ రూ.5 వేల ఆర్థిక సహాయం

బెల్లంపల్లి మార్చి 10 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీ 3వ వార్డు (అంబేద్కర్ నగర్)కు చెందిన ఎటకారి పద్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి 3వ వార్డు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఎటకారి పద్మ మృతదేహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన కౌన్సిలర్ సౌజన్య, . అనంతరం దహన సంస్కారాల కోసం తన స్వంత నిధుల నుంచి రూ. 5 వేల సహాయం అందజేశారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలో భాగంగా నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని ఇచ్చిన హామీని నెరవేర్చుతున్నట్లువారు తెలిపారు. అలాగే ఏ నిరుపేద కుటుంబానికి కష్టం వచ్చినా తన సహాయం కొనసాగుతుందని చెప్పారు. దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలని కోరారు.

పెన్ పహాడ్‌లో డ్రైనేజీ చుట్టుపక్కల బ్లీచింగ్ వేపింపు

పెన్ పహాడ్, మార్చి 10(విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెన్ పహాడ్ మండల కేంద్రంలో డ్రైనేజీ చుట్టుపక్కల బ్లీచింగ్ వేపించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జి నాగరాజు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ చేసిన ఎన్జీవో

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చ్ 10(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు ప్రభుత్వం ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న బాలికలక ఉన్నత పాఠశాల పినపాక పట్టి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 108మందికి మదర్ వాలెంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాగంటి వెంకటేశ్వరరావు సోమవారం పరీక్షల సమయంలో పరీక్షకు అవసరమయ్యే ప్యాడ్లు పెన్నులు జామెంట్రీ బాక్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ యదు సింహరాజు బూర్గంపాడు సర్పంచ్ ఉప సర్పంచ్లు మంద నాగరాజు గుండె వెంకన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బిజ్జం వెంకట్రామిరెడ్డి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ పంచము ఉత్తర మంచి మార్కులు తెచ్చుకొని మీ తల్లిదండ్రులకు చదివించిన గురువులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు

పౌష్టికాహారం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

–కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి

బెల్లంపల్లి మార్చి 10 విజన్ ఆంధ్ర : అంగన్వాడి విద్యాభ్యాసంలో భాగంగా శాంతిఖని సెక్టార్ పరిధిలోని 6వ వార్డ్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ కౌన్సిలర్ సల్ల రజిత పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. తల్లులకు కోడిగుడ్లు పంపిణి చేసారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం సమయానికి అందించడంతో పాటు వారి విద్యపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అంగన్వాడి టీచర్లను కోరారు. చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ కౌన్సిలర్ గోగర్ల స్వప్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ విష్ణుప్రియ, అంగన్వాడి టీచర్ వి.భారతి, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంపై సర్వే

పెన్ పహాడ్ , మార్చి 10(విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ప్రభావం, నాణ్యత, నిర్వహణపై సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాయి. జిల్లాలో 21 పాఠశాలల్లో సర్వే నిర్వహిస్తున్నారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ బి .నాగరాజు ఎంపీపీ ఎస్ గూడెపుకుంట తండా పాఠశాలను సందర్శించి, ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ తో మాట్లాడి విద్యార్థుల వివరాలు, భోజనం నాణ్యత, మెనూ ప్రకారం అమలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో తీసుకుంటున్న జాగ్రతలు, వంటశాల పరిశీలన, నిల్వ సౌకర్యాలు, అమలులో ఎదురొతున్న సమస్యలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను రికార్డు చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పానుగోతు యాదగిరి పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారుల ఆవేదన: మిలియన్ మార్చ్ స్ఫూర్తి

పెన్ పహాడ్, మార్చి 10(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన గండమల్ల నాగార్జున మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన మహోన్నత పోరాటంలో 2011 మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్ ఒక చారిత్రక మలుపుగా నిలిచింది. నేటితో ఆ సంపత్సరానికి 15 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజులు గుర్తుకు వచ్చే ప్రతి తెలంగాణ బిడ్డ గుండెల్లో గర్వంతో పాటు ఉద్యమ స్ఫూర్తి మళ్ళీ జ్వరిలిస్తుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా చాలామంది ఉద్యమకారుల పెద్దగా మార్క్ రాలేదనే ఆవేదన సమావేశంలో వినిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది ఉద్యమకారులు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో ఫ్యామింగ్ మాల్స్, హోటల్స్‌లో సర్వర్ బాయ్స్‌గా, బ్యూటీగా, ఫుడ్ డెలివరీ బాయ్స్‌గా, ఆటో–ఎబెర్ డ్రైవర్లగా కష్టపడి కుటుంబాలను పోషిస్తున్నారు. ఉద్యమంలో పాల్గొన్న వారిలో కొందరు ఉద్యోగాలను కోల్పోయారు, కొందరు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఎన్నో కష్టాలను అనుభవించినప్పటికి వారికి తగిన గుర్తింపు, సహాయం అందకపోవడం బాధాకరం. తెలంగాణ రాష్ట్రం రావడానికి కారణం ఉద్యమకారులు త్యాగాలు, పోరాటమే. కష్టం మాది... పదవులు మీది అనే భావన సమాజంలో కలగకుడదు. మలిదశ ఉద్యమకారులకు నగదు ప్రోత్సాహం, ఇంటి స్థలం కేటాయింపు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం వంటి చర్యలు తీసుకుంటే తెలంగాణ కోసం పోరాడిన వారికి నిజమైన గౌరవం లభిస్తుంది.

విద్యార్థులే ఉపాధ్యాయులు..

పెన్ పహాడ్, మార్చి 10(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని ఎంపీ ప్రాథమిక పాఠశాల పెద్దగారకుంట తాండలో మంగళవారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా మారి బోధన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌గా బర్మావత్ అభిరామ్, జిల్లా విద్యా శాఖాధికారిగా బానోతు రిషి, మండల విద్యా శాఖాధికారి బర్మావత్ ఎస్తేర్ రాణి, మండల అభివృద్ధి అధికారిగా బర్మావత్ రేణుశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా మాలోతు మనోజ్ నాయక్, ఉపాధ్యాయులుగా మణిదీప్, శాన్వి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాంజీ సహా ఉపాధ్యాయులు యం. రాధాక్రిష్ణ, గ్రామ సర్పంచ్ వసంత శ్రీను, ఉప సర్పంచ్ బానోతు బిక్షం, అంగన్వాడీ కార్యకర్త బి.కవిత,మంగమ్మ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పేదోడి సొంతింటి కళ నెరవేరింది

- నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ.

- నందిగామలో 35 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ.

నందిగామ:మార్చ్ 10(విజన్ ఆంధ్ర న్యూస్): డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పేదోడి సొంతింటి కళ నెరవేరిందని,నిరుపేదల కళ్ళలో అనంద కాంతులు వెల్లివిరుస్తున్నాయని నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నందిగామ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,స్థానిక నాయకులతో కలిసి భాదితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రొసీడింగ్ ల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు,ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు శివగల్ల సురేష్ శివగళ్ల ప్రవీణ్,అగ్గి ప్రసాద్,బొమ్మగల నర్సింలు,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, దేవల్లి కుమార్ గౌడ్,నాయకులు అగ్గి సురేష్, చించేటి శివకుమార్ గౌడ్,ఎర్రగారి రమేష్, జంగయ్య గౌడ్,నరేందర్ రెడ్డి,తడకల జంగయ్య,అంతయ్య,లబ్ధిదారులు, కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా బొప్ప నరసయ్య ఏకగ్రీవ ఎన్నిక

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల మున్నూరు కాపు సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గూడెం గ్రామానికి చెందిన బొప్ప నరసయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా తోట ధర్మేందర్, ఉపాధ్యక్షులుగా కుక్కల దేవేందర్, మెంగని శ్రీనివాస్, కోశాధికారిగా ఆది లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు మెంగని రాజుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మెంగని మనోహర్, రాష్ట్ర నాయకులు శీలం స్వామి, జిలేల్ల మల్లేశం, మాజీ ఎంపీటీసీ బొప్ప శ్రీధర్, చెక్కపల్లి రాజు, బండి ఎల్లం, కొండాపూర్ శ్రీనివాస్, బండి రాములు, మొర్రయిపల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్, శీలం సుధాకర్, వరాల లక్ష్మీనారాయణ, బొప్ప శంకర్, వరుస సత్యం, దబ్బేడా రాములు, వరి లక్ష్మణ, బొప్ప విష్ణు తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

మల్యాల పీహెచ్‌సీలో క్షయ నిర్ధారణ శిబిరం

-జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస

మల్యాల, మార్చి 10 (విజన్ ఆంధ్ర): మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పి హెచ్ సి) మంగళవారం డిజిటల్ మొబైల్ ఎక్స్-రే మిషన్ ద్వారా క్షయ (టీబీ) వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమాజం నుండి క్షయ వ్యాధిని పూర్తిగా తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఎడతెగని దగ్గు జ్వరం, బరువు తగ్గడం , ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కఫం (తేమడ) పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో సుమారు 60 మందికి ఎక్స్-రే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి మౌనిక, రమేష్ మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లాలో ఈ నెల 13న జాబ్ మేళా

=డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు

=జిల్లా ఉపాధి కల్పనాధికారి వై.తిరుపతిరావు.

పెద్దపల్లి ,మార్చి-10(విజన్ ఆంధ్ర) : జిల్లాలోని నిరుద్యోగ యువతీ-యువకులకు ఉద్యోగ అవకాశాల కోసం జిల్లా ఉపాధి కార్యాలయంలో మార్చి 13 న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంగళవారం జిల్లా ఉపాధి కల్పనాధికారి వై. తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌లోని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా ఉచిత భోజన వసతితో 3 నెలల శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాధి కల్పిస్తామని చెప్పారు. సోలార్ ప్యానెల్స్ ఇన్‌స్టాలేషన్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ మరియు ఇంటర్వ్యూ స్కిల్స్‌పై శిక్షణ అందిస్తారు. డిప్లొమా, బీటెక్ (ఎలక్ట్రికల్, మెకానికల్) విద్యార్హత కలిగిన 18--28 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులు. మొత్తం 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 13న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్ జిరాక్స్‌లతో పెద్దపల్లి నూతన కలెక్టరేట్ భవన సముదాయం, రూమ్ నెం.233 (మొదటి అంతస్తు)లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

కొండాపూర్‌లో ఘనంగా మల్లికార్జున స్వామి జాతర

-సల్లంగా సూడో మల్లన్న స్వామి అంటూ భక్తుల ప్రత్యేక పూజలు..

- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

చిగురుమామిడి,మార్చు 09(విజన్ ఆంధ్ర) : మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం మల్లికార్జున స్వామి జాతరను ఆలయ కమిటీ చైర్మన్ చీకుట్ల రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా పేరుగాంచిన కొండాపూర్ మల్లికార్జున స్వామి ఆలయంలో చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సల్లంగా సూడో మల్లన్న స్వామి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు ఆలయం వద్ద స్వామివారికి నైవేద్యం వండి కోరికలు నెరవేర్చాలంటూ మొక్కులు చెల్లించారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్,జొన్నగడ్డల మహేందర్, సబ్బాని రమేష్, రమేష్‌లు సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో నుండి ఆలయం వద్దకు సిసి రోడ్డు,ఆలయ ఆవరణలో సిసి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వారు చైర్మన్ తిరుపతి రెడ్డిని కోరారు. ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామి జాతరకు సహకరిస్తున్న భక్తులకు యాదవులు వారు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకుట్ల రాజు యాదవ్,యాదవ సంఘం అధ్యక్షుడు చీకుట్ల కొమురయ్య, ఉపాధ్యక్షులు పోతరవేణి సంపత్,పోతరవేణి కొమురవెల్లి, పోతరవేని ఒదయ్య,కొమురయ్య,ముత్యాల శ్రీనివాస్,మంతుర్తి రవి,ఐలయ్య, పోతరవేని రవి,చీకుట్ల లస్మయ్య, పడిపెల్లి సంతోష్,పులవేణి గణేష్, బైరి మల్లేశం,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్

- శ్రీనివాసపురంలో ఘనంగా రాస్తారోకో, నిరసన

హుజూర్నగర్, మే 11(విజన్ ఆంధ్ర) : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ మండిపడ్డారు. మంగళవారం హుజూర్నగర్ మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో మండల కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ.. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌పై రూ. 60, వాణిజ్య సిలిండర్‌పై రూ. 116 పెంచడం దారుణమన్నారు. అంతర్జాతీయ రాజకీయాల సాకుతో రష్యా నుంచి దిగుమతులు తగ్గించి, పేద మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 13 ఏళ్ల కాలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచుకుంటూ పోతోందని విమర్శించారు. ప్రజలపై మోయలేని భారం:

నిత్యవసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న ప్రజలకు ఈ ధరల పెంపు 'ములిగే నక్కపై తాటిపండు'లా తయారైందని ఆయన పేర్కొన్నారు. ప్రజలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు నెట్టేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని దుయ్యబట్టారు. ఆయిల్ కంపెనీల లాభాల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తోందని ఆరోపించారు. పెంచిన ధరలు తగ్గించకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, శాఖ కార్యదర్శి తంగేళ్ల గోపరాజు, మాడూరి నరసింహ చారి, నూకల లక్ష్మీనరసింహ, కృష్ణారావు, పారుపల్లి శీను, తేలూరి శీను, జింకల గోపి, శాఖమూరి కృష్ణమూర్తి, కట్ట చిన్న గోపాలరావు, బిందు, చిట్టెమ్మ, లక్ష్మమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాలి

-ఎంపికైన లబ్ధిదారులకు పరికరాలు వెంటనే పంపిణీ చేయాలి

-బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్‌లి

-మార్చి 13న హైదరాబాద్‌లో సామూహిక నిరాహార దీక్షలి

-ఈ ధర్నాను జయ ప్రదం చేయాలని ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి పిలుపు

షాద్ నగర్, మార్చ్ 10 విజన్ ఆంధ్ర: వికలాంగుల పెన్షన్‌ను రూ.4016 నుంచి రూ.6000లకు పెంచాలని,ఎంపికైన లబ్ధిదారులకు సహాయ పరికరాలు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ...మార్చి 13న హైదరాబాద్‌లో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (చీ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య తెలిపారు.వారి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి ఈ నెల 13న హైదరాబాద్‌లో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్‌ను రూ.4016 నుంచి రూ.6000లకు పెంచుతామని, చేయూత పెన్షన్‌ను రూ.2016 నుంచి రూ.4000లకు పెంచి 2023 డిసెంబర్ నుంచే అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.2023 అక్టోబర్ నాటికి రాష్ట్రంలో 44,49,767 మందికి పెన్షన్లు అందుతుండగా, 2026 జనవరి నాటికి 42,80,129 మందికి మాత్రమే అందుతున్నాయని తెలిపారు. ఈ 27 నెలల్లో మొత్తం 1,69,638 మంది పెన్షన్లు రద్దు చేయబడినట్లు చెప్పారు. వికలాంగుల పెన్షన్ల విషయంలో కూడా 2023 అక్టోబర్‌లో 5,14,422 మంది లబ్ధిదారులు ఉండగా, 2026 జనవరి నాటికి 4,84,850 మందికి మాత్రమే పెన్షన్ అందుతోందని, అంటే 29,572 మంది వికలాంగుల పెన్షన్లు రద్దు చేయబడినట్లు పేర్కొన్నారు.

చేయూత పెన్షన్ల కోసం ప్రతి నెల రూ.994.50 కోట్లు అవసరమని తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ.14,628.91 కోట్లు కేటాయించినప్పటికీ అందులో రూ.10,514.32 కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు పేర్కొన్నారు.కేటాయించిన నిధులను కూడా పూర్తిగా విడుదల చేయకపోవడం ప్రభుత్వం చిత్తశుద్ధి లేమికి నిదర్శనమని విమర్శించారు.2026-27 బడ్జెట్‌లో పెన్షన్ల పెంపుకు అవసరమైన నిధులు కేటాయించాలని, వికలాంగుల సంక్షేమానికి కనీసం 5 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయూత పెన్షన్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తు చేసుకుని 26 నెలలుగా ఎదురు చూస్తున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు చేయలేదని తెలిపారు.పెన్షన్లు పెంచేందుకు నిధులు లేవని చెప్పే ప్రభుత్వం, ఇతర కార్యక్రమాలకు భారీ మొత్తాలు ప్రకటించడం సరైన విధానం కాదని విమర్శించారు. ప్రజా పాలన అంటే ఎన్నికల ముందు హామీలు ఇచ్చి తరువాత వాటిని అమలు చేయకపోవడమా అని ప్రశ్నించారు.అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరంలో సహాయ పరికరాల కోసం 15 వేల మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పటికీ పరికరాలు పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వం రూ.50 కోట్లు విడుదల చేశామని ప్రకటించినప్పటికీ లబ్ధిదారులకు పరికరాలు అందకపోవడం విచారకరమన్నారు.పరికరాల కోసం ఎంపికైన వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు.మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం మార్చి 13న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద వికలాంగులతో సామూహిక నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

బరితెగింపు! అధికారులకే సవాల్..

- కూల్చిన చోటే మళ్లీ వెలుస్తున్న అక్రమ షెడ్లు

కొంపల్లి, మార్చి 10: చట్టాలంటే లెక్కలేదు.. అధికారులంటే భయం లేదు.. 'మీరు కూల్చితే మేము కడతాం' అన్న చందంగా కొంపల్లి సర్కిల్-56లో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కళ్లుగప్పి కాకుండా, ఏకంగా అధికారుల కళ్లముందే సవాల్ విసురుతూ 24 గంటల వ్యవధిలోనే మళ్లీ నిర్మాణ పనులు చేపట్టడం ఇప్పుడు స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది.

- అక్రమార్కుల కావరం - అధికారులకే 'కౌంటర్'

నిన్న అధికారులు జేసీబీలతో వచ్చి అక్రమ షెడ్లను నేలమట్టం చేశారు. కానీ, ఆ జేసీబీల టైర్ల గుర్తులు కూడా చెరిగిపోకముందే, మరుసటి రోజు ఉదయానికల్లా అక్కడ మళ్లీ ఇనుప పిల్లర్లు, రేకులు ప్రత్యక్షమయ్యాయి. నిబంధనలను బేఖాతరు చేస్తూ, అధికారుల చర్యలకు 'కౌంటర్' ఇస్తున్నట్లుగా అక్రమార్కులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే.. వారికి వ్యవస్థలన్నా, చట్టాలన్నా ఎంత చులకన భావం ఉందో అర్థమవుతోంది.

-అధికారులది 'మమ' అనిపించే చర్యలేనా?

ఈ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై కూడా అనేక

అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఫిర్యాదులు వచ్చినప్పుడు వచ్చి, ఫొటోల కోసం నాలుగు గోడలు వడగొట్టి.. 'మా వని అయిపోయింది' అని చేతులు దులుపుకుంటున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకసారి అక్రమ కట్టడంగా గుర్తించి కూల్చివేసిన తర్వాత, అక్కడ మళ్లీ నిర్మాణం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై లేదా? కేవలం కూల్చివేతలతో సరిపెట్టడం వల్లే అక్రమార్కులు మళ్లీ తెగబడుతున్నారు. క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం వెనుక మతలబు ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ అండదండలా.. లేక అధికారుల మామూళ్ల మత్తులా? అధికారుల పర్యవేక్షణ ఉన్న సర్కిల్-56లో ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటే దాని వెనుక బలమైన రాజకీయ శక్తులు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ఒక సామాన్యుడు చిన్న గోడ కడితేనే నోటీసులతో హడావుడి చేసే అధికారులు, భారీ షెడ్లు వెలుస్తున్నా పట్టించుకోకపోవడం వెనుక భారీగా మామూళ్లు చేతులు మారాయా?" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణ వ్యవహారాల్లో అధికారులు కఠినంగా ఇకనైనా స్పందిస్తారా? లేదా ? అనే అనుమానాలు కలుగుతున్నాయి. అక్రమార్కుల బరితెగింపు చూస్తుంటే.. అక్కడ చట్టం ఉందా? లేదా? అనే సందేహం కలగక మానదు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆ అక్రమ నిర్మాణాలను శాశ్వతంగా తొలగించాలనీ, ప్రభుత్వ భూమిని/ నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలనీ, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన స్థానిక అధికారుల తీరుపై విచారణ జరపాలనీ స్థానికంగా డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, 'కూల్చడం-కట్టడం' అనే ప్రహసనం ఇలాగే కొనసాగుతూ, ప్రభుత్వ ఆస్తులు అక్రమార్కుల పరం కాక తప్పవని హెచ్చరిస్తున్నారు.

చదువుల తల్లి సావిత్రీబాయి పూలేకు ఘన నివాళులు

తుంగతుర్తి డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : తుంగతుర్తి మండల కేంద్రంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సీతయ్య మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళా సమానత్వం కోసం అహర్నిశలు పోరాడిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని పేర్కొన్నారు. మహిళలు చదువు నేర్చుకోవడం అత్యంత అవసరమని భావించి మహిళలకు విద్యాబోధన ప్రారంభించిన గొప్ప సంఘసంస్కర్తగా ఆమె నిలిచిపోయారని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు విద్య అందించాలనే లక్ష్యంతో తొలి మహిళా పాఠశాలను స్థాపించి భారతదేశంలో విద్యా విప్లవానికి నాంది పలికారని ఆయన అన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుచుకుంటూ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధైర్యవంతురాలు సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధి కోసం ఆమె చేసిన త్యాగాలు మరియు సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆమె ఆశయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తునికి సాయిలు, గోపగాని రమేష్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న, లతీఫ్, మల్లికార్జున, సాయి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న అధికారులు

మర్పల్లి మార్చ్ 10 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో సమాచార హక్కు చట్టం (=×) అమలులో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలు సమాచారం కోరినా అధికారులు కాలయాపన చేస్తూ, సరైన కారణాలు చెప్పకుండా దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ తదితర శాఖల్లో పౌరులు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు సమాచారం ఇవ్వకుండా దరఖాస్తులను సరైన కారణాలు లేకుండా రిజెక్ట్ చేస్తున్నారు. మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డు కూడా లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ కార్యాలయంలో బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ అప్లైట్ అధికారి వివరాలు లేకపోవడం అధికార నిర్లక్ష్యం కనిపిస్తుంది.

ప్రజల డబ్బుతో జరిగే అభివృద్ధి పనులపై ఖర్చుల వివరాలు, నిధుల వినియోగం, వివిధ పథకాల అమలు గురించి సమాచారం తెలుసుకునేందుకు కొంతమంది సామాజిక కార్యకర్తలు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసుకున్నారు. అయితే ఆ సమాచారాన్ని ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అంటున్నారు. సమాచారం ఇస్తే తమ తప్పులు బయటపడతాయనే భయంతోనే అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రజలకు అందాల్సిన పారదర్శకత దెబ్బతింటోందని సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండల స్థాయి అధికారులకు సూచనలు ఇచ్చి, సమాచార హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయించాలని ప్రజలు కోరిన సమాచారాన్ని ఎటువంటి అడ్డంకులు లేకుండా అందజేయాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు.

నిరూపయోగంగా... వాటర్ ప్లాంట్

ప్రత్యేక కథనం

కొడిమ్యాల, మర్చి10 (విజన్ ఆంధ్ర) పూడూరు గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఆరెపల్లి గ్రామం నందు గల వాటర్ ప్లాంట్ రెండు సంవత్సరాలుగా రిపేర్ లో ఉండడం జరిగింది మరియు అదేవిధంగా పాత పాలకవర్గం నిర్లక్ష్య పూరిత వైఖరి కారణంగా లీజుకు తీసుకున్న వ్యక్తి ప్లాంట్ కరెంటు బిల్లు చెల్లించకుండా ఉండడం వల్ల వాటర్ ప్లాంట్ నిరూపయోగంగా ఉండడం జరిగింది మంచినీటి కోసం 2km దూరంలో ఉన్న పూడూరు కి వెళ్లి తెచ్చుకోవడం ఇబ్బందికరం అవుతుంది రానున్నది వేసవికాలం కావున ఇప్పటికైనా నూతన పాలక వర్గం ప్లాంట్ ని రిపేర్ చేపించి గ్రామ ప్రజల తాగునీటి సమస్యను తీర్చాలని గ్రామ ప్రజలు మరియు గ్రామ యువత కోరుకుంటున్నారు

మల్యాల మార్కెట్ యార్డ్‌లో ఘన సన్మానం

మల్యాల, మార్చి 10 (విజన్ ఆంధ్ర):మల్యాల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మంగళవారం మార్కెట్ కమిటీ బోర్డు సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా, నూతనంగా ఎన్నికై తొలిసారి బోర్డు మీటింగ్‌కు విచ్చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్. మల్యాల సర్పంచ్ బొట్ల జయప్రసాద్ లను చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మరియు ఇతర సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతులకు మెరుగైన సేవలు అందించడానికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ బోట్ల జయప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వివిధ విభాగాల డైరెక్టర్లు మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల, మార్చి 10 (విజన్ ఆంధ్ర): మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం భక్తుల రద్దీ తో కిటకిటలాడిన దేవస్థానం భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో ఎల్. రమాదేవి మరియు ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం... ఆరోగ్య రక్షణ...

ఏవో వెంకట్ :

విజన్ ఆంధ్ర శంకరపట్నం ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యం, లాభదాయకంగా ఉంటుందని, మండల వ్యవసాయ శాఖ అధికారి జి వెంకట్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, మెట్ పల్లి రైతు వేదికలో రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో ప్రజా ఆరోగ్యం తో పాటు రైతులకు అధిక దిగుబడులు, ఆర్థిక లాభాలు ఉంటాయని, రైతులు పంటలకు వచ్చిరొట్ట జీవ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకొని పంటలకు ఎరువుగా ఉపయోగిస్తే ఆర్థిక లాభం తో పాటు ప్రజారోగ్యం ఉంటుందని రసాయన ఎరువులతో ఎంతో అనర్థాలు, భూసారం క్షీణించి పంట దిగుబడి తగ్గిపోతుందని రసాయన ఎరువుల వాడకాన్ని రైతులు తగ్గించాలని ఏవో వెంకట్ రైతులకు సూచించారు. ఈ సదస్సులో గ్రామ సర్పంచ్ కొయ్యడ కుమార్ యాదవ్, ఏఈ వో లు తిరుపతి, కీర్తన, గుడాటి పల్లె ఉపసర్పంచ్ సుభాష్ రెడ్డి, కృషి సఖి కవ్వ పద్మ, మొలంగూర్, లింగాపూర్, మెట్ పల్లి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బోడు హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత స్టేషనరీ పంపిణీ

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 10 : టేకులపల్లి మండలం బోడు జడ్పీ హైస్కూల్‌లో గ్రావిటీ స్కూల్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, ఫ్యాన్లు, స్కేల్‌లు, పెన్సిల్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఇల్లందు నియోజకవర్గ నాయకుడు బోడా పుణ్యానాయక్ మరియు బీజేపీ టేకులపల్లి మండల యువ మోర్చా అధ్యక్షుడు వినోద్ కుమార్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా బీజేపీ మహిళా అధ్యక్షురాలు గంగా భాయి, గ్రావిటీ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, బీజేపీ నాయకులు నవీన్, రాందాస్ నాయక్, బోడు హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గాజులరామారం సర్కిల్‌లో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

ఇంటింటికీ చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి

- చెత్త ఇవ్వని ఇళ్ల గుర్తింపు, నివాసితులకు అవగాహన

కుత్బుల్లాపూర్, మార్చి 10 (విజన్ ఆంధ్ర): గాజులరామారం సర్కిల్ పరిధిలో నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త ఆటోలకు చెత్త ఇవ్వని కుటుంబాలను గుర్తించే కార్యక్రమంను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమం సూరారం గ్రామం, హెచ్ఎంటీ సొసైటీ, షాపూర్‌నగర్, దేవేందర్ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ, పీపీ నగర్ కాలనీల్లో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ నిర్వహిస్తూ, పారిశుధ్య కార్మికులకు చెత్తను అందజేయని ఇళ్లను అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారుల బృందం నివాసితులకు చెత్తను సరైన విధంగా పారవేయాల్సిన అవసరాన్ని వివరించారు. మున్సిపల్ పారిశుధ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలియజేస్తూ, ప్రతి ఇంటి నుండి చెత్తను క్రమం తప్పకుండా చెత్త ఆటోలకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, పారిశుధ్య అధికారులు, సిబ్బంది, కాలనీ నివాసితులు, యూసీడీ ఆర్‌పీలు, స్వయం సహాయక సంఘాల (ూన+) సభ్యులు, గాజులరామారం సర్కిల్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పారిశుధ్య పరిరక్షణలో ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తేనే నగరాన్ని శుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రచారం

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, మార్చి 10 (విజన్ ఆంధ్ర) : మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది మంగళవారం పలు ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ప్రచారం నిర్వహించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు ప్రచారం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ టీ.దేవన్న మాట్లాడుతూ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, హాస్టల్ సదుపాయం, స్కాలర్షిప్ సదుపాయం, పోటీ పరీక్షలకు శిక్షణ వంటి అన్ని అంశాలలో తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కళాశాల సిబ్బంది బిల్ల రాజేందర్, ఏ.మనోజ్ కుమార్, అంజయ్య, శ్రీకాంత్, సత్యశోధన్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

పశువుల రక్షణ పాడి రైతుల బాధ్యత...

పాడి రైతులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

వైద్య అధికారి మాధవరావు....

విజన్ ఆంధ్ర: శంకరపట్నం: పశువుల రక్షణ పాడి రైతుల బాధ్యత అని మొలంగూర్ పశు వైద్యశాల అధికారి వి మాధవరావు అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ నల్ల వెంకయ్య పల్లె గ్రామాల్లో మొలంగూర్ పశు వైద్యశాల ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు పూదరి రాజు, మేడుదుల నాగలక్ష్మి ఐలయ్య హాజరై ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రైతు పాడి రైతులు ప్రభుత్వము పాడి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, పాడి పశువుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని పశు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజు ,నాగలక్ష్మి ఐలయ్య, పాలకవర్గ సభ్యులు, పశు వైద్యశాల సిబ్బంది. పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

-- డిసిపి రాజమహేంద్ర నాయక్

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 10, (విజన్ ఆంధ్ర) : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నివారణకై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి మాట్లాడుతూ పిల్లల ప్రవర్తన, అలవాట్లపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం యువతలో బాగా పెరిగిందని దాన్ని నివారించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ప్రధానంగా వేరే రాష్ట్రాల నుండి గంజాయిని మన రాష్ట్రంలోకి తీసుకువచ్చి యువతకు అలవాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలపై గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలని అప్పుడే దాని నివారణ సాధ్యమవుతుందని అన్నారు. డ్రగ్స్, గంజాయి సరఫరా పట్ల ప్రజలను అప్రమత్తం చేసి వారి పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, డ్రగ్స్, గంజాయి వల్ల సమాజం నష్టపోతుందని భవిష్యత్ తరాలకు మంచి సమాజాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అవగాహన, అప్రమత్తతో వ్యవహరిస్తూ డ్రగ్స్ మహమ్మారని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, కమిషనర్ రాధాకృష్ణ, సిడిపిఓ స్వరూప, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో విజయశ్రీ, సిఐ జి వేణు, ఎంఈవో కొమురయ్య, వార్డ్ కౌన్సిలర్లు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో రికార్డుల తనిఖీ

మధ్యాహ్నం భోజనం పరిశీలన చేస్తున్న కలెక్టర్ అంకిత్

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 10 (విజన్ ఆంధ్ర) : బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,రికార్డులు పరిశీలిన చేసి,అనంతరం మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి,విద్యార్థులకు నాణ్యత గల ఆహారం అందించి వారి ఆరోగ్యానికి దోహద పడాలి అని విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారు అని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించకపోతే చర్యలు తప్పవని అన్నారు. మెనూ ప్రకారం భోజనం అందే విధంగా చూడాలని తహసీల్దార్ ప్రసాద్ ను ఆదేశించిన కలెక్టర్, హాస్టల్‌లో వసతులపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కలెక్టర్ తో పాటు మండల తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ జమలా రెడ్డి, అదేవిధంగా గ్రామ ఉపసర్పంచ్ గుండె వెంకన్న తదితరులు ఉన్నారు.

మధుసూదన శర్మకు ధర్మనిధి పురస్కారం

కొల్లాపూర్ మార్చి 10 : (విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ మండలం ఎన్మనబేట్ల గ్రామానికి చెందిన మధుసూదన శర్మను తెలంగాణ సారస్వత పరిషత్ ధర్మనిధి పురస్కారానికి ఎంపిక చేసింది. మధుసూదన శర్మ 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ, మరోవైపు మూడు దశాబ్దాల పైబడి కవిగా, రచయితగా విస్తృతంగా రచనలు చేస్తూ ఉన్నారు.వారు ఇప్పటివరకు అడుగుజాడలు,సాహితీ ముత్యాలు,కొల్లాపూర్ సాహితీ వైభవం,కొల్లాపూర్ కృష్ణా పుష్కర శోభ ,పరంపర,అక్షర శిల్పులు మొదలైన గ్రంథాలను వెలువరించారు.వారు ఆకాశవాణి ద్వారా కూడా అనేక సాహిత్య ప్రసంగాలను చేశారు.వారి రచనలు అనేక పత్రికలలో,సంకలనాలలో ప్రచురితం అయ్యాయి.అంతేకాకుండా వీరు తెలుగు భారతి సాహిత్య సంస్థకు ప్రధాన కార్యదర్శిగా,పలు సాహిత్య కార్యక్రమాలను కూడా నిర్వహించారు.వారి కృషిని గుర్తించి పరిషత్తు వీరికి ధర్మనిధి పురస్కారానికి ఎంపిక చేసింది. ఈనెల 17వ తేదీన హైదరాబాదులోని తెలంగాణ సరస్వత పరిషత్ లోని శ్రీ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రధానం చేస్తారు.మధుసూదన శర్మకు ఈ పురస్కారం లభించడం పట్ల కొల్లాపూర్ కవులు, రచయితలు హర్షం ప్రకటించారు.

బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర -- 14న భారీ పాదయాత్ర

మల్యాల, మార్చి 10 (విజన్ ఆంధ్ర): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈనెల 14వ తేదీన అత్యంత ప్రతిష్టాత్మకంగా "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరుతో మహా పాదయాత్రను చేపట్టనున్నారు. ఇటీవలి ఎన్నికల్లో గెలుపొందిన నూతన ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఈ ఆధ్యాత్మిక, రాజకీయ యాత్రను నిర్వహించబోతున్నారు. ఉదయం 7:00 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం నుండి యాత్ర ప్రారంభమవుతుంది. ఒక్క రోజే సుమారు 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించి, సాయంత్రం 4:00 గంటలకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టుకు చేరుకుంటారు. కొండగట్టు అంజన్న ఆలయంలో నూతన ప్రజాప్రతినిధులతో కలిసి బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకుంటారు. ఈ సందర్భంగా బిజెపి మల్యాల మండలాధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ.. ఈ యాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మల్యాల మండలం నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి ఈ మహా పాదయాత్రలో పాల్గొనాలని ఆయన కోరారు.

జగద్గిరిగుట్టలో సిపిఐ నేత కామ్రేడ్ రామాంజనేయులు కన్నుమూత

జగద్గిరిగుట్టలో సిపిఐ నేత కామ్రేడ్ రామాంజనేయులు కన్నుమూత

పార్టీ పిలుపులన్నింటిలో ముందుండి పనిచేసిన నిబద్ధత గల కార్యకర్తకు సిపిఐ నేతల ఘన నివాళి

జగద్గిరిగుట్ట, మార్చి 10 (విజన్ ఆంధ్ర) : జగద్గిరిగుట్ట శాఖ సిపిఐ నాయకులు కామ్రేడ్ రామాంజనేయులు గుండెపోటుతో మృతి చెందడం పట్ల సిపిఐ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, కామ్రేడ్ రామాంజనేయులు పార్టీ పిలుపులన్నింటికీ స్వచ్ఛందంగా స్పందిస్తూ, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఎప్పుడూ ముందుండేవారని తెలిపారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఇటీవల దుర్గయ్య మరణం సందర్భంగా ఎంతో బాధ వ్యక్తం చేసిన రామాంజనేయులు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదని చెప్పిన కొద్ది రోజులకే ఆయన తమను విడిచిపోవడం బాధాకరమని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు రాములు, హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, సిపిఐ నాయకులు బక్కరి మల్లేష్, ఇమామ్, నర్సింహా, చారి, సత్యనారాయణ తదితరులు పాల్గొని రామాంజనేయులకు నివాళులు అర్పించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పక వేయించాలి

- ఏప్రిల్ 09 వరకు ఈ కార్యక్రమం

- డా చంద్ర శేఖర్ రెడ్డి

షాబాద్, మార్చి 10(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండల పరిధిలోని కుమ్మరి గూడ గ్రామంలో సర్పంచ్ శ్రీశైలం ఆధ్వర్యంలో గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు డా చంద్ర శేఖర్ రెడ్డి టీకాలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామం లోని రైతులందరూ పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకొని వ్యాధుల నుంచి రక్షణ కల్పించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం నేటి నుంచి ఏప్రిల్ 09 తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.రైతులందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమం కుమ్మరి గూడ గ్రామంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని,రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఆంజనేయులు,శ్రీకాంత్, బలరాజ్, గోపి, శ్రీను,క్రిష్ణ మూర్తి,మహేందర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి -- సీనియర్లకు, ఎస్సీ వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలి

కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి నాగరాజు

తుంగతుర్తి మార్చి 10 (విజన్ ఆంధ్ర) తుంగతుర్తి మండలంలో త్వరలో జరగనున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపికలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన సీనియర్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని తుంగతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి నాగరాజు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, కష్టకాలాల్లో కూడా పార్టీని నిలబెట్టేందుకు శ్రమించిన నాయకులను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.అంతేకాకుండా, నిన్నా మొన్నా పార్టీలో చేరిన వ్యక్తులకు లేదా డబ్బు సంచులు చూపించి పదవులను పొందేందుకు ప్రయత్నించే వారికి ఈ బాధ్యతలను ఇవ్వకూడదని కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు. పార్టీ అభివృద్ధి, కార్యకర్తల ఐక్యత, ప్రజల నమ్మకం కాపాడాలంటే నిజంగా పార్టీ కోసం పని చేసిన వారికి మాత్రమే పదవులు ఇవ్వాలని వారు అంటున్నారు.ముఖ్యంగా తుంగతుర్తి మండల కేంద్రంలో నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఇవ్వలేదని కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని, ఈసారి తప్పనిసరిగా ఎస్సీ వర్గానికి చెందిన అర్హుడైన నాయకుడికి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎస్సీల అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నదని చెబుతున్న నేపథ్యంలో, ఆ ఆలోచనలను కార్యరూపం దాల్చేలా నిర్ణయం తీసుకోవాలని కార్యకర్తలు సూచిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు భావి భారత ప్రధానిగా భావిస్తున్న రాహుల్ గాంధీ గారి సమానత్వం, సామాజిక న్యాయం అనే ఆలోచనలను అమలు చేయాలంటే ఎస్సీ వర్గానికి తగిన గౌరవం, ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా తుంగతుర్తి స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ఒకసారి ఆలోచించి, పార్టీ కోసం నిజాయితీగా పని చేసిన, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఒక మంచి నాయకుడిని తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని కార్యకర్తలు మరియు నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.తుంగతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే కార్యకర్తల భావోద్వేగాలను గౌరవిస్తూ, సామాజిక న్యాయం ప్రతిబింబించేలా ఈ నిర్ణయం తీసుకోవాలని స్థానిక కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మా పంచాయతీ సరిహద్దులు నిర్ణయించండి

- తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన అంతిరెడ్డిగూడ పంచాయతీ పాలకవర్గం.

నందిగామ:మార్చ్ 10(విజన్ ఆంధ్ర న్యూస్): నూతనంగా ఏర్పడిన తమ గ్రామపంచాయతీ సరిహద్దులు తెలియక ఇబ్బందులు పడుతున్నామని,సరిహద్దులు నిర్ణయించి తమ ఇబ్బందులను తొలగించాలని నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం మండల తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలో నూతనంగా ఏర్పడిన అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ హద్దులు నిర్ణయించి తమ ఇబ్బందులను తొలగించాలని నందిగామ మండల తహశీల్దార్ సైదులు కు మంగళవారం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డల మంజుల యాదగిరి,పంచాయతీ పాలకవర్గం వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డునభ్యులు గ్రామస్తులు,తదితరులు ఉన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 130 వర్ధంతి వేడుకలు

బాన్సువాడ మార్చ్ 10 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మండల పరిధి లోని బోర్లం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురా లు సావిత్రి బాయి పూలే 130 వర్ధంతి ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రధానో పాధ్యాయులు గోపి మాట్లాడుతూ. బాలికల కోసం ప్రత్యేకం గా పాఠశాలలు ఏర్పాటు చేసి చదువు చెప్పిందని, వితంతు వులను తన ఆశ్రమం లో ఉంచి, పునర్వివాహాల ను చేసిందని, ప్లేగు వ్యాధి గస్తుల కు సేవ చేస్తూ అనారోగ్యాని కి గురై మరణించిందని అన్నారు. సావిత్రిబాయి పూలే ని ఆదర్శం గా తీసుకుని విద్యార్థులు చిన్ననాటి నుండి ఉన్నతం గా ఆలోచించాలని, సమాజంకు సేవ చేసే విధంగా ఆలోచించి, కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయ్యల సంతోష్ చైతన్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్‌లో 5 వ రోజు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

తెలంగాణ ప్రభుత్వం, విద్యా మంత్రిత్వ శాఖ పరిశుభ్రత, పారిశుధ్యం, సంస్థాగత నిర్వహణ, రికార్డుల యాజమాన్యం మరియు పరిపాలనా దక్షత వంటి సమున్నత లక్ష్యాలతో నిర్దేశించిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 10 రోజుల కార్యాచరణ ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్ లో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 5 వ రోజు విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత 5 రోజులుగా కళాశాలలో భోధన, భోధనేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థుల సహకారంతో ప్రగతి ప్రణాళికను అధిక ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 6 నుండి 15 వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు స్వచ్ఛతా కార్యక్రమాలు మరియు ప్లాంటేషన్, రెండవ రోజు న్యాక్ మరియు అకాడమిక్ రికార్డులను పూర్తి చేయడం, మూడవ రోజు శానిటేషన్, నాల్గవ రోజు ప్రయోగశాలల శుభ్రత మరియు నిర్వహణ, ఐదవ రోజు ప్లంబింగ్ మరియు మురుగునీటి పైపుల నిర్వహణ వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రభుత్వం ఆదేశించిన ఈ వినూత్న కార్యక్రమం ప్రతి ఒక్కరికీ ఎంతో స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సమయ పాలన, రికార్డుల సమర్థ నిర్వహణను ప్రతి ఉద్యోగి తమ ప్రథమ కర్తవ్యంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల భోధన, భోధనేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నామాపూర్‌లో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం

– స్వచ్ఛతపై గ్రామ ప్రజలకు అవగాహన

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం రోజున స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మదాసు అనిల్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా నిల్వ చేయడం ఎంత ముఖ్యమో వివరించి అవగాహన కల్పించారు.ఇంటింటికి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ మదాసు అనిల్ గ్రామస్తులకు సూచించారు.అలాగే గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి సఫాయి కార్మికులతో కలిసి శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, చెత్తను తొలగించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలను విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాడేపు కొమురయ్య, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ప్రజాపాలన

- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో శుభ్రత కార్యక్రమాలు

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 10 మార్చి 2026 : సీడీఎంఏ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కల్వకుర్తి మున్సిపాలిటీలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని డ్రైనేజీలలో పేరుకుపోయిన మట్టిని తొలగించడం (డ్రెయిన్ డీసిల్టింగ్) తో పాటు పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా శుభ్రత పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎల్‌బి, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, సీడీఎంఏ నుంచి ఏడి రిషి, మున్సిపల్ కమిషనర్, 14వ వార్డు కౌన్సిలర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు కూడా పట్టణ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శుభ్రతకు సహకరించాలని అధికారులు కోరారు.

జనావాసాల మధ్య బార్ ఏర్పాటుకు వ్యతిరేకంగా కాలనీవాసుల ఆందోళన

పాఠశాలలు, దేవాలయం సమీపంలో బార్ నిర్మాణంపై స్థానికుల అభ్యంతరం

విచారణ చేపట్టి నిర్మాణాన్ని అడ్డుకోవాలని అధికారులకు డిమాండ్

కుత్బుల్లాపూర్, మార్చి 10 (విజన్ ఆంధ్ర): జనావాసాల మధ్య బార్ ఏర్పాటు చేసేందుకు చేపట్టిన నిర్మాణ పనులను స్థానిక కాలనీవాసులు అడ్డుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేసిన ఘటన జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని వెన్నెలగడ్డలో చోటుచేసుకుంది. నివాస ప్రాంతంలో అక్రమంగా షెడ్డు నిర్మించి బార్ ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ కాలనీవాసులు నిర్మాణ ప్రాంగణం వద్ద గుమిగూడి ఆందోళన చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఇటీవల ఆ ప్రాంతంలో పెద్ద షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే ఆ నిర్మాణం బార్ ఏర్పాటు కోసం జరుగుతోందని సమాచారం అందడంతో కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం పూర్తిగా నివాస ప్రాంతంగా ఉండటంతో పాటు సమీపంలోనే పాఠశాల, కళాశాల, దేవాలయం వంటి ప్రజా ప్రదేశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. అలాంటి ప్రదేశంలో మద్యం విక్రయ కేంద్రం లేదా బార్ ఏర్పాటు చేయడం తగదని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేసిన కాలనీవాసులు మాట్లాడుతూ, విద్యార్థులు, మహిళలు, కుటుంబాలు అధికంగా నివసించే ప్రాంతంలో బార్ ఏర్పాటు చేస్తే సామాజిక సమస్యలు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా షెడ్డు నిర్మాణం చేపట్టడం అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులపై విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా చేపట్టిన పనులను వెంటనే నిలిపివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని నివాస ప్రాంతంలో బార్ ఏర్పాటు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీవాసుల నిరసనతో కొంతసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చీకోడులో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం స్వచ్ఛతపై గ్రామ ప్రజలకు అవగాహన

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం రోజున స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా నిల్వ చేయడం ఎంత ముఖ్యమో వివరించి అవగాహన కల్పించారు.ఇంటింటికి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ మదాసు అనిల్ గ్రామస్తులకు సూచించారు.అలాగే గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి సఫాయి కార్మికులతో కలిసి శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, చెత్తను తొలగించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలను విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆశ రంజిత్, గ్రామ సెక్రెటరీ బాలకిషన్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- 33 వ వార్డు కౌన్సిలర్ పంబాల సుజాత రాము

జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర) జగిత్యాల పట్టణంలోని 33వ వార్డులో తిన్ కని దగ్గర నిర్వహిస్తున్న అంగన్వాడీ చిన్నారుల నిమిత్తం బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు ఈ సందర్భముగా కౌన్సిలర్ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వము గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు అందజేస్తున్న పోషకాహారములను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో 33వ వార్డు నూతన కౌన్సిలర్ పంబాల సుజాత--రాము, వార్డు ఆఫీసర్ సంతోష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప రాణి..ఆర్పి గంగజమున,అంగన్వాడీ టీచర్ హారిక మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

షేర్ఖాన్ పల్లి శ్రీ పలుగు పోచమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

నర్సాపూర్ 10 మార్చ్ (విజన్ఆంధ్ర) నియోజకవర్గ పరిధిలోని హత్నూర మండల్ షేర్ఖాన్ పలి గ్రామ శ్రీవారిలో గల మహా పుణ్యక్షేత్రముగా పారడ వీళ్ళుతున్న పలుగు పోచమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీన ప్రారంభం అవుతాయని ఆలయ కార్యనిర్వాహణ అధికారి దేవానందం మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి దేవానందం మాట్లాడుతూ 12వ తేదీ గురువారం శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి పూజలు 13వ తేదీ శుక్రవారం శ్రీ నల్ల పోచమ్మ రేణుక ఎల్లమ్మ కళ్యాణం అగ్నిగుండాలు బోనాలు 14 శనివారం రోజు బండ్లు ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారని ఆయన తెలిపారు ఈ జాతర ఉత్సవాలకు షేర్ ఖాన్ పల్లె గ్రామస్తులు హత్నూర మండలం నుండి భారీ ఎత్తున భక్తులు వచ్చి విజయవంతం చేయాలని పలుగుపోచమ్మ తల్లి కార్యనిర్వాహణ అధికారి దేవానందం తెలిపారు

దమ్ము భవానీకి రూ. 2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం

వైద్య చికిత్స కోసం ప్రభుత్వం నుంచి సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, మార్చి 10 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన దమ్ము భవానీకి వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం తరఫున రూ. 2 లక్షల 50 వేల ఆర్థిక సహాయ పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. దమ్ము భవానీ అనారోగ్యంతో ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిజాం వైద్య విజ్ఞాన సంస్థ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల క్రితం ఆమె కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసి వైద్య పరీక్షలు, చికిత్స కోసం ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి రూ. 2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టించారు. అనంతరం ఆ సహాయ పత్రాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం వైద్య సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, అరుణ్, లక్ష్మణ్, రంగా, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో ప్రగతి

గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి

గరిడేపల్లి, మార్చి 10: విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పయిడిమర్రి రంగనాథ్ పేర్కొన్నారు. మంగళవారం గరిడేపల్లి మండలం గారకుంటతండాలో ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) కింద రూ. 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ తో కలిసి వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు:

ఈ కార్యక్రమంలో అధికార యంత్రాంగం మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు:

అధికారులు: పంచాయతీ ఏఈ కళ్యాణ్, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమ్య.

ప్రజా ప్రతినిధులు: సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రామాంజిగౌడ్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు సందీప్, పరమేష్.

పార్టీ నాయకులు: కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు.

పదో తరగతి పరీక్షల ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

-విద్యార్థి దశలో పదో తరగతి కీలకం: తహసిల్దార్ పురుషోత్తం

-పరీక్ష కేంద్రానికి గంట ముందే విద్యార్థులు హాజరు కావాలి: ఎంఈఓ అశోక్

మర్పల్లి మార్చ్ 10 (విజన్ ఆంధ్ర): పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని, హాల్ టికెట్, పెన్, ఎగ్జామ్ ప్యాడ్ తప్పనిసరిగా తీసుకురావాలని మండల విద్యాధికారి అశోక్ సూచించారు.పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు మంగళవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి అశోక్ ఆధ్వర్యంలో తహశీల్దారు, ఎంపీడీఓ హై స్కూల్ హెడ్మాస్టర్, కేజీబీవీ, మోడల్, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తం, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ..మండలంలోని 460 మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని ముందస్తు ప్రణాళికలతో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గ్నురికకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు ఈసారి పదవ తరగతి పరీక్షాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తారని వారు ఆకాంక్షించారు.పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల కోసం సెక్షన్ 144 అమలు చేస్తూ తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు.ఈ సమావేశంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగాధికారులు, సీఆర్పీలు, ఎంఐఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పహాడ్ మండలంలో పదో తరగతి పరీక్షల ఏర్పాట్లు

పెన్ పహాడ్, మార్చి 10(విజన్ ఆంధ్ర) : పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటుగా వార్షిక పరీక్షలకు పెన్ పహాడ్ మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాదాపు సంవత్సరం పాటు కష్టపడి చదివిన విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునే ఈ కీలక పరీక్షలకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

మండల వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ ఏడాది మండలంలో మొత్తం 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

జడ్పీ హెచ్ఎస్ పెన్ పహాడ్‌ను 'ఏ' కేంద్రంగా, ఎంపీపీ ఎస్ పెన్ పహాడ్ కేంద్రాన్ని 'బి' కేంద్రంగా నిర్ణయించారు.

ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ మండలంలోని రెండు కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కొంపల్లి సర్కిల్‌లో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి

ఇంటింటి చెత్త సేకరణ సేవలు అందని గృహాల గుర్తింపు -- స్వచ్ఛ సాథీలతో అనుసంధానం

కొంపల్లి, మార్చి 10: (విజన్ ఆంధ్ర); తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొంపల్లి సర్కిల్--56లో స్వచ్ఛత చర్యలను మరింత బలోపేతం చేసే దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ సేవలు అందని గృహాలను గుర్తించే ప్రక్రియను చేపట్టారు. ప్రత్యేక బృందాలు కాలనీల్లో పర్యటించి చెత్త సేకరణ సేవలు అందని ఇళ్లను గుర్తించి, వెంటనే ఆయా గృహాలకు స్వచ్ఛ సాథీలను అనుసంధానం చేశారు. తద్వారా ప్రతి ఇంటికి చెత్త సేకరణ సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు ప్రజలకు ఇంటింటి చెత్తను సరైన విధంగా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, స్వచ్ఛమైన వాతావరణం కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడింది. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా నివాళులు

గద్వాల మార్చి 10 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం ఎమ్మార్పీఎస్, మాల మహానాడు సంఘాల ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలో దళిత సంఘాల ఐక్యవేదిక కార్యాలయం దగ్గర సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే ఆమె భర్త జ్యోతిబాపూలే సామాజిక సేవలో పాల్గొంటూ చిన్నతనములోనే ఈ భారతదేశం లో మొట్టమొదటి చదువుల తల్లిగా కొనియాడబడిందని, ఆ కాలంలోనే స్త్రీలకు విద్య

జాబ్ మేళాలో 22 మందికి ఉద్యోగాలు

బాన్సువాడ మార్చి 10 (విజన్ ఆంధ్ర). జాబ్ నెలలో మంగళవారం 22 మంది కి ఉద్యోగాలు లభించాయి. బాన్సువాడ లోని ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ డ పిజి కళాశాల (అటానమస్) కళాశాల టి ఏ ఎస్ కె, ఐ క్యు ఏసి, ప్లేసెమెంట్ సెల్, టి ఎస్ కే సి ముత్తూట్ ఫైనాన్స్ సంయుక్తం గా కళాశాల యందు జాబ్ మేళా ను నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో 2020 నుండి 2025 వరకు డిగ్రీ ఉత్తీర్ణులైన 100 కి పై గా ఉద్యోగార్థులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభ సమావేశం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .ఇందూరు గంగాధర్ మాట్లాడుతూ. ప్రభుత్వ, ప్రైవేట్ రంగం లో ఉద్యోగాలు పొందాలంటే అవసరమయ్యే నైపుణ్యాల ను పెంపొందించుకుని అందరూ ఉద్యోగాలు పొందేలా నిష్ణాతులు అవ్వాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ సంపత్ మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా 7500 పైగా బ్రాంచులు ఉన్న ఏకైక గోల్డ్ లోన్ కంపెనీ లో ఉద్యోగం పొందడం వల్ల అన్ని రకాల వసతులు కల్పించబడతాయి అని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ అనంతరం 22 మంది

ని ఇంటర్న్షిప్ కి ఎంపిక చేసినట్టు కళాశాల ప్లేస్మెంట్ సెల్ సమన్వయకర్త తుమ్మ చిరంజీవి ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల టి ఎస్ కె సి, టాస్క్ సమన్వయ కర్త గులాం ముస్తఫా, ఐ క్యూ ఏ సి సమన్వయ కర్త బున్ని వినయ్ కుమార్, అధ్యాపకు లు శంకర్ రావు, విఠల్, అంబయ్య, రాజేష్, శ్రీనివాస్, టి ఎస్ కె సి మెంటర్ వెంకట్ రెడ్డి, తృతీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తలు నూతన సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించాలి

గరిడేపల్లి మార్చి 10 విజన్ ఆంధ్ర : శాస్త్రవేత్తలు నిరంతరం కొత్త సాంకేతిక విధానాలపై రైతులకు అవగాహన కల్పించి, వారిని ప్రోత్సహించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (పాలెం) సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్. కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) లో నిర్వహించిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా శాస్త్రవేత్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన పద్ధతులను రైతులకు చేరవేయాలన్నారు. ముఖ్యంగా వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు, సమగ్ర వ్యవసాయ విధానాలు, ప్రకృతి వ్యవసాయం, మరియు సేంద్రియ సాగుపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.

నివేదికల సమర్పణ

ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు ఇన్చార్జి హెడ్ డి. నరేష్ 2025-26 సంవత్సరానికి గాను చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం శాస్త్రవేత్తలు డి. నరేష్,

సిహెచ్. నరేష్, ఏ. కిరణ్, డి. ఆదర్శ్, డాక్టర్ పి. అక్షిత్ సాయి, ఎన్. సుగంధి తాము చేపట్టిన పరిశోధనలు, క్షేత్రస్థాయి పనుల వివరాలను వెల్లడించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ సమావేశంలో నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి డి. రవీందర్ నాయక్, ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ పి. చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి డి. ప్రీతం కుమార్, సూర్యాపేట జిల్లా ఉద్యాన అధికారి ఎం. మహేష్, వివేకానంద స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త ఎం.డి. గౌస్మియాతో పాటు శాస్త్రీయ సలహా సంఘం సభ్యులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించినవారిని కఠినంగా శిక్షించాలి

అయిజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాల నాయకులు

అలంపూర్ మార్చి 10 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్‌లో మంగళవారం రాత్రి 10 గంటల నుంచి 11 గంటల మధ్య భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎడమ చేతి చూపుడువేలును గుర్తుతెలియని దుండగులు విరగొట్టారు.విషయం తెలిసిన స్థానిక ప్రజా సంఘాలు తక్షణమే అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నిరసనలు చేపట్టారు. ఈ దారుణ సంఘటనకు దారితీసినవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని

పోలీసులను కోరారు. అంబేద్కర్ విగ్రహం సమీపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు.ప్రజా సంఘాల ప్రతినిధులు అయిజ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్సై శ్రీనివాసరావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

వేసవిలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి ఎమ్మెల్యే బోజ్జు పటేల్

వైద్య , ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో వెడ్మ బొజ్జు పటేల్.

ఇంద్రవెల్లి, మార్చి 10, (విజన్ ఆంధ్ర): ఇంద్రవెల్లి మండల కేంద్రంలో వైద్య , ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య కేంద్రానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లలు అధునాతన పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వేసవి కాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సారధ్యంలో ప్రజలకు నిత్యం వైద్యులు అందుబాటులో ఉండేలా, ఆసుపత్రిలో అవసరమైన అధునాతన పరికరాలు, అన్ని చికిత్సలకు కావలసిన మెషీన్స్ తీసుకొస్తున్నాం అని, ప్రజా ప్రభుత్వం లో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి కి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వైద్య శాఖ సిబ్బంది ప్రజల్లో ఉంటూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని. మరిన్ని ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో యువరాజ్ మార్మాట్, జిల్లా వైద్య అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి,గ్రామ ప్రజల ఆయురారోగ్యలే తమ లక్ష్యం

- సర్పంచ్ కొమ్ము కృష్ణ.

- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో వైద్యశిభిరం ప్రారంభం.

- నందిగామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశిభిరం.

- వైద్యశిభిరం సద్వినియోగం చేసుకున్న రెండు వందల మంది భాదితులు.

నందిగామ:మార్చ్ 10(విజన్ ఆంధ్ర న్యూస్): గ్రామ అభివృద్ధి,ప్రజా సేవల మెరుగుదలతో పాటు గ్రామప్రజల ఆయురారోగ్యలే తమ లక్ష్యమని నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు.ప్రజల సేవే మెరుగుదల లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మంగళవారం నందిగామ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,వైద్యాధికారుల ఆధ్వర్యంలో వైద్యశిభిరం ప్రారంభించారు.

ఈ వైద్యశిభిరంలో దాదాపు రెండు వందల మంది భాదితులు సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా నందిగామ గ్రామపంచాయతీలో మౌలిక వసతుల అభివృద్ధి,పారిశుధ్యం,ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు,ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు శివగల్ల సురేష్ శివగళ్ల ప్రవీణ్,అగ్గి ప్రసాద్ గౌడ్,బొమ్మగల నర్సింలు,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి,దేపల్లి కుమార్ గౌడ్, నాయకులు అగ్గి సురేష్ గౌడ్,చించేటి శివకుమార్ గౌడ్,ఎర్రగారి రమేష్,జంగయ్య గౌడ్,నరేందర్ రెడ్డి,తడకల జంగయ్య, అంతయ్య,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే

-బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి

యాదాద్రి మార్చి 10 వలిగొండ (విజన్ ఆంధ్ర) బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మహిళల విద్యాభివృద్ధికి పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వలిగొండ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి, గొప్ప సామాజికవేత్త అని గుర్తు చేశారు. స్త్రీ విద్యావంతురాలు అయితే తన సంతానానికి విద్యను అందించడం ద్వారా కుటుంబం విజ్ఞానవంతుతే గ్రామం, జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె ఆ రోజుల్లోనే స్త్రీ విద్యకు పునాదులు వేశారని అన్నారు. 150 సంవత్సరాలు క్రితం స్వాతంత్రం లేని రోజుల్లో బ్రిటిష్ పాలనలో వాక్ స్వాతంత్రం లేని రోజుల్లో అగ్రవర్ణాల అధిపత్యంలో బలహీన వర్గాలకు చెందిన పురుషులనే చదువుకు దూరంగా ఉంచిన పరిస్థితులలో సొంతంగా బడుగు బలహీన వర్గాల బాలికలకు స్వంతంగా పాఠశాలను, వసతి గృహాలను నెలకొల్పి సావిత్రిబాయి పూలే విద్యను అందించారని అన్నారు. సమాజంలో ఉన్న అనేక రకాల సామాజిక అసమానతలు, మూఢనమ్మకాలు, అంటరానితనాన్ని, బాల్య వివాహాలను, సతీసహగమనాన్ని, భర్త చనిపోతే స్త్రీలకు శిరోమండలం చేయడాన్ని, వ్యతిరేకించి వాటిని రూపుమాపడంలో ఆమె పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. నేటి సమాజం ఆమెను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. సూర్యాపేటలో. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారులు శీలం స్వామి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పేరమండ్ల యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ రైతు సంఘం నాయకులు వ్యాస రంగారెడ్డి కామ్రేడ్ కొండూరు సత్తయ్య మస్కు నరసింహ బి ఎస్ వి జిల్లా నాయకులు పాలేర్ల నరేష్ బీసీ నాయకులు మెరుగు వెంకటేశం దాసరి లింగస్వామి రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మల్లన్న గుడి నిర్మాణానికి రూ.51 వేల విరాళం

చేవెళ్ల,మార్చి 10 (విజన్ ఆంధ్ర): మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని చేవెళ్లకు చెందిన ఒగ్గు లక్ష్మయ్య పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మల్లన్న దేవాలయానికి విరాళాలు అందిస్తూ భక్తులు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం తన కుమారుడు ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా ఒగ్గు లక్ష్మయ్య ఆలయ నిర్మాణానికి రూ.51 వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి భక్తుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. లక్ష్మయ్య అందించిన విరాళం ఆలయ నిర్మాణ పనులకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దండు సత్యం, కుమార్, టేకులపల్లి మల్లేష్, అంజి, రమేష్, ఒగ్గు సత్తి, బీర్ల గణేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ మౌలిక వసతులకు ఊతం

-సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు రూ.90 లక్షలు మంజూరు

దౌల్తాబాద్, మార్చ్10(విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకుంది. దుబ్బాక నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అధ్వానంగా మారిన రోడ్లు, మురికి కాల్వల సమస్యలను పరిష్కరించేందుకు రూ. 90 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను చేపట్టనున్నారు. పనులు ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులకు పరిపాలన అనుమతులు జారీ చేసి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కారమవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో వర్షాకాలంలో రహదారులు బురదమయంగా మారడం, మురికి నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా నిర్మించనున్న సీసీ రహదారులు, డ్రైనేజీలతో గ్రామాల్లో రాకపోకలు సులభతరం కావడంతో పాటు పారిశుద్ధ్యం మెరుగుపడనుంది. దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి, మాచిన్ పల్లి గ్రామాలకు 15 లక్షల చొప్పున,దౌల్తాబాద్,తిర్మలాపూర్,శేరిపల్లిబందారం గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున, కోనాపూర్, మల్లేశంపల్లి, అప్పాయిపల్లి, చెట్లనర్సంపల్లి,సూరంపల్లి, పోసాన్ పల్లి గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున, మంజూరయ్యాయి. కాగా నిధులు మంజూరు చేయించిన దుబ్బాక నియోజకవర్గ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

గరిడేపల్లిలో మెగా ఆరోగ్య శిబిరం

గరిడేపల్లి, మార్చి 10: విజన్ ఆంధ్ర ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాలనను పురస్కరించుకుని గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం భారీ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాల్గొన్న అధికారులు మరియు వైద్య బృందం:

ఈ శిబిరంలో తహసీల్దార్ స్రవంతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నరేష్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, పంచాయతీ కార్యదర్శి జి. నాగేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు (ఏఎన్ఎం), ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కార్యాలయ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

కళాశాలకు ఎలక్ట్రానిక్ పరికరం వితరణ

కారేపల్లి,మార్చ్ 10 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎలక్ట్రానిక్ పరికరం (కంప్యూటర్) మల్లాది సుబ్బమ్మ ట్రస్ట్ వితరణగా అందజేసింది.కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి దేవస్థానం పర్స ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు విజయలక్ష్మి దంపతులు మల్లాది సుబ్బమ్మ ట్రస్ట్ ద్వారా రూ.20 వేల విలువగల కంప్యూటర్ను కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్ విజయ కుమారి,అధ్యాపక బృందం ఇరువురికిశాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

గరిడేపల్లి మార్చ్ 10 మిజనాంధ్ర : నేరేడుచర్ల స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముప్పాల సువర్ణ అధ్యక్షత వహించారు.

ముఖ్యాంశాలు:

– దాతృత్వం: లయన్ ఏదుల అంజిరెడ్డి సుమారు రూ. 6,000 విలువైన క్రీడా పరికరాలను తన ఆర్థిక సహకారంతో విద్యార్థులకు అందజేశారు.

–ఆకాంక్ష: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులు క్రీడల్లో రాణించి, శారీరక దృఢత్వంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించాలని అంజిరెడ్డి ఈ సందర్భంగా కోరారు.

– పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు చల్లా ప్రభాకర్ రెడ్డి, జిలకర రామస్వామి, కందిబండ శ్రీనివాస్, బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ

మల్హార్, మార్చి 10 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం తాటిచెర్ల గ్రామ ఐదవ వార్డ్ సభ్యులు, ఎన్ హెచ్ ఆర్ జిల్లా సభ్యులు తిరి అశోక్ గౌడ్ తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా పది విద్యార్థులకు 75 పరిక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ జిల్లా అధ్యక్షులుగా సంపత్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి, జయభాస్కర్, శ్రీనివాస్, పూర్ణచందర్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా తనిఖీలు... నష్టాల్లో రైతులు

దౌల్తాబాద్, మార్చ్ 10(విజన్ ఆంధ్ర): నకిలీ విత్తనాల కారణంగా సూరంపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు తీవ్రంగా నష్టపోయిన ఘటన వెలుగుచూసింది. గ్రామానికి చెందిన రైతు దండు భూపాల్ సాగు చేసిన ఒక ఎకరం మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోవడంతో ఆయన ఆర్థికంగా కుదేలయ్యాడు. కాసుల కక్కుర్తితో నకిలీ విత్తనాలు విక్రయించిన దుకాణ యజమాని కారణంగా రైతు కష్టార్జితమైన పంట నాశనమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రైతు దండు భూపాల్ తెలిపిన వివరాల ప్రకారం, గత నవంబర్ నెలలో మండల కేంద్రంలోని సంగమేశ్వర ట్రేడర్స్ దుకాణంలో నుంచి నూజివీడు సీడ్స్ పేరుతో మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేశాడు. వాటిని ఒక ఎకరంలో సాగు చేసి, పంటను బాగా పండించాలని ఆశపడ్డాడు. అయితే పంట పెరుగుదల దశలోనే మొక్కలు బలహీనంగా మారి చివరకు పూర్తిగా ఎండిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీల ఖర్చులు కలిపి గణనీయమైన పెట్టుబడి పెట్టినా చివరకు పంట నష్టపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.

– రైతు ఆవేదన

పంటపై నమ్మకం పెట్టుకుని అప్పులు చేసి సాగు చేశాను. కానీ నకిలీ విత్తనాల వల్ల మొత్తం పంట నష్టపోయింది. అధికారులు విచారణ చేసి నన్ను ఆదుకోవాలి అని రైతు దండు భూపాల్ వేడుకున్నాడు.

– వ్యవసాయ శాఖ పర్యవేక్షణ ఎక్కడ?

మండలంలో ఫర్టిలైజర్ మరియు విత్తనాల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు కేవలం తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొంతమంది దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు, నాసిరకం ఉత్పత్తులు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

ఈ ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి దుకాణంలో విక్రయించిన విత్తనాలపై దర్యాప్తు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే నష్టపోయిన రైతు దండు భూపాల్‌కు ప్రభుత్వం తగిన పరిహారం అందించాలని కోరుతున్నారు.

పశు సంరక్షణ ప్రతీ ఒక్కరి భాధ్యత

జిల్లాలోనే విస్తృత సేవలు అందిస్తున్న కోదాడ పట్టణంలో ని పశు పోషకులందరూ , చికిత్స కన్నా నివారణ మేలన్న సామెత గుర్తెరిగి తమ పశువులన్నింటికీ టీకాలు వేయించుకొని ప్రాణాంతక గాలికుంటు వ్యాధి మహమ్మారి నుండి తమ పశువులను కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డా బోడేపూడి, శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పశుపోషకులకు అత్యంత ఆర్థిక నష్టం కలిగించే గాలికుంటు వ్యాధి మహమ్మారిని దేశం నుండి శాశ్వతంగా పారదోలడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుకు వెనకాడకుండా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతీ ఆరుమాసాలకోసారి గాలికుంటు వ్యాధి నివారణకు టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎనిమిదవ విడతలో మన వద్ద ఉన్న అన్ని పశువుల వివరాలు అంతర్జాలం ద్వారా గుర్తించడానికి ప్రతీ పశువుకి మనుష్యుల ఆధార్ సంఖ్య మాదిరి ఒక గుర్తింపు సంఖ్యను చెవిపోగుల ద్వారా వేయించి ఆ వివరాలను,భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన భారత్ పశుదాన్ అప్ ద్వారా ప్రతిరోజూ పురోగతిని అంతర్జాలం ద్వారా నివేదించడం జరుగుతుందని అన్నారు.సిబ్బంది టీకాలు వేయడానికి వార్డుల వారీగా ఇంటింటికీ తిరిగి టీకాలు వేస్తారని, టీకా ఉదయం వేళల్లోనే వేయించాలని,పశు యజమానులు సిబ్బంది టీకా వేయడానికి వచ్చినప్పుడు వారికి సహకరిస్తూ, టీకా వేయడంతో పాటు చెవిపోగులుగా ఊడిపోయిన పశువులకు, కొత్తగా జనించిన దూడలకు చెవిపోగులు మరలా వేయించి, వాటిపోటోలు తీసుకోవడానికి సిబ్బందికి సహకరించాల్సినది గా సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2 లక్షల 70 వేల పశువులకు మూడు మాసాలనుండి నిండు సూడి వరకు టీకాలు నిరభ్యరంతంగా ఎలాంటి అపోహలకు తావులేకుండా వేయించుకోవాలని, నెలరోజుల్లో జిల్లా పశువులన్నింటికీ టీకాలు , చెవిపోగులు, అంతర్జాలం నమోదు పై సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఈ టీకా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. సూడి ద నో. పాడి దనో ఎవరైనా అవగాహనా రాహిత్యంతో పశువులకి టీకా వేయించడం తప్పిస్తే అట్టి పశువులకు గాలి సోకే అవకాశం ఉందని అలా జరిగితే సూడి పాడి రెండూ దూరమై పశువు భారమై ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.టీకా ప్రారంభోత్సవ కార్యక్రమములో స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి పెంటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కాపుగల్లు పశువైద్యాధికారి డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది చంద్రకళ, కర్ణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అధిక సంఖ్యలో పాల్గొన్న ఆదివాసీలు

87వ సిఆర్పిఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వైద్య శిబిరం

ఐదు రోజులపాటు కలివేరులో 151 బి ఎన్, సి ఆర్ పి ఎఫ్ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు

చర్ల, మార్చి 10 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కలివేరు గ్రామపంచాయతీ పరిధిలో 151వ బి ఎం సి ఆర్ పి ఎఫ్ కమాండెంట్ రాజీవ్ కుమార్ నేతృత్వంలో చర్లలోని యూనిట్ ప్రధాన కార్యాలయంలో స్థానిక పౌరుల ప్రయోజనం కోసం రెండు విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య తనిఖీ శిబిరాలు నిర్వహించబడ్డాయి. 87వ సిఆర్పిఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈ కార్యక్రమాలు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, నిపుణుల సంప్రదింపులు మరియు నివారణ ఆరోగ్య సంరక్షణ సేవలను ప్రోత్సహించడంపై దృష్టి సారించాయి. ఈనెల 6న నేత్ర వైద్యుడు కంటి సంబంధిత సమస్యలను పరిశీలించగా, ఒక గైనకాలజిస్ట్ వివిధ స్త్రీ జననేంద్రియ సమస్యలపై మహిళలను పరీక్షించి సలహా ఇచ్చారు. అదనపు పరీక్షలలో రక్తహీనత కోసం హిమోగ్లోబిన్ (హెచ్ బి), మధుమేహం కోసం యాదృచ్ఛిక రక్త చక్కెర (ఆర్ బి ఎస్) మరియు రక్తపోటు కోసం రక్తపోటు వ్యాధులపై పర్యవేక్షణ చేశారు . ముందస్తు స్క్రీనింగ్ వల్ల రక్తహీనత, రక్తపోటు, అధిక రక్త చక్కెర, కంటి సమస్యలు మరియు స్త్రీ జననేంద్రియ సమస్యలు వంటి సాధారణ వ్యాధులకు సకాలంలో వైద్య సలహా మరియు చికిత్స అందించడంలో సాధ్యమైంది. హాజరైన నిపుణులలో భద్రాచలం కంటి ఆసుపత్రికి చెందిన డాక్టర్ కె. రమేష్ . నీలిమ (ఎంబిబిఎస్, డిఓ , డి ఎన్ బి. –– ఆప్తాల్మిక్ సర్జన్), డాక్టర్ ఎ. రమేష్ చంద్ర (ఎంబిబిఎస్, డి ఎ –– క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్),

మరియు డాక్టర్ శ్రావణి కొమ్మూరు (ఎంబిబిఎస్ , ఎమ్మెస్ , డి ఎన్ బి (ఓబిజీ),(ఎఫ్ఎంఏ ఎస్) ఈ శిబిరం లో కార్డియాలజీ మరియు ఆర్థోపెడిక్స్ డాక్టర్లచే మంగళవారం రోగనిర్ధారణ సేవలు అందించారు, హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ నుండి డాక్టర్ విశ్వనాథ్ (ఆర్థోపెడిక్ సర్జన్) మరియు డాక్టర్ సయ్యద్ కాసిం (కార్డియాలజిస్ట్) రోగులను పరీక్షించారు. గుండె ఆరోగ్యం కోసం 2–డి సిఎం ఓపరీక్షలు మరియు ఎముక బలానికి ఎముక ఖనిజ సాంద్రత (బి ఫై ఏం) పరీక్షలు నిర్వహించబడ్డాయి. రోగ నిర్ధారణ, కౌన్సెలింగ్ మరియు తదుపరి నిర్వహణ సలహాతో సహా దాదాపు 300 మంది లబ్ధిదారులు సేవలను పొందారు. గ్రామస్తులు సిఆర్పిఎఫ్ వారి మానవతా సేవలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, మరియు సమాజాలను రక్షించడంలో మరియు మొత్తం అభివృద్ధి మరియు శ్రేయస్సును ప్రోత్సహించడంలో దాని పాత్రను ప్రశంసించారు. ప్రజలకు సిఆర్పిఎఫ్ పోలీస్ దళం ఎప్పటికీ సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు,ఈ కార్యక్రమాలను సెకండ్–ఇన్–కమాండ్ కుల్దీప్ సింగ్ చాహర్, సెకండ్–ఇన్–కమాండ్ నితిన్ షిండే, అసిస్టెంట్ కమాండెంట్ అశ్వని వర్మ, ఎస్ ఎం ఓ డాక్టర్ సౌమ్య ఎస్ ఎం ఓ డాక్టర్ నీరజ్ పాండే , సిఆర్ పి ఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన సేవలు

కారేపల్లి,మార్చ్ 10(విజన్ ఆంధ్ర) : ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సింగరేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్,స్త్రీ వైద్య సేవలు,నేత్ర వైద్య సేవలు,పిల్లలు,ఎముకలు,దంత వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 332 మందికి వైద్య సేవలు అందించగా..అందులో 27 మంది గర్భిణీ స్త్రీలు, మిగతా విభాగంలో 302 మందికి వైద్య సేవలు అందించటం జరిగింది.74 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా 32 మందిని మెరుగైన వైద్యం కోసం ఉన్నత ఆసుపత్రికి రిఫర్ చేశామన్నారు.కాగా ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ప్రతాప్(టోనీ),ఎమ్మార్వో,ఎంపీడీవో, ఎంఈఓ వైద్య సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.శ్రేష్ఠ,రత్నమనోహర్, సూపెర్వైజర్స్, నరసింహారావు,సూర్యం,జ్యోతి,సరస్వతి,విజయ,ఎంఎల్ హెచ్పిఎస్ ఏఎన్ఎం,ఆశలు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు

- రాష్ట్ర, జిల్లా నాయకులకు ఘన సన్మానం

జహీరాబాద్ మార్చి 10 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఎరుకల రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో నూతనంగా ఎన్నికైన ఎరుకల ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా బైపాస్ రోడ్డులో ఉన్న అయోగ్ భవన్‌లో జరిగిన జిల్లా సమావేశంలో కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డ్ సభ్యులను సంఘ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎరుకల ప్రజాప్రతినిధులైన అన్నారం కిషన్, సదాశివపేట్ నర్సింలు, కోహీర్ శ్రీకాంత్ కౌన్సిలర్లు మరియు వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండ్లాపురం గోపాల్, రాష్ట్ర సలహాదారు కెంపుల రాజు ఆధ్వర్యంలో నిమ్మల కిష్టయ్యను తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మరియు జిల్లా ఇన్‌చార్జ్‌గా ఎన్నుకుని ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే రాష్ట్ర కార్యదర్శిగా కెంపుల తుల్జారాం, జిల్లా ఉపాధ్యక్షుడిగా రాములు, జిల్లా ఎరుకల యూత్ ప్రధాన కార్యదర్శిగా జగన్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సారోళ్ల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సార్ల రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, విట్టల్, రాములు, జిల్లా కోశాధికారి మహేష్, రాష్ట్ర ఎరుకల యూత్ అధ్యక్షుడు కుతాడి విశ్వనాథ్, జిల్లా ఎరుకల యూత్ అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు. అదేవిధంగా కుల పెద్దలు రిటైర్డ్ ఎస్సై అంజన్న, పోషన్న, మానయ్య, ప్రవీణ్, బక్కన్న, శివన్న, నరేందర్ తదితరులు, ఎరుకల కులస్తులు, యువకులు, బంధుమిత్రులు హాజరై నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, రాష్ట్ర--జిల్లా నాయకులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రావులపల్లిలో శ్రమదానం – గోటూరి రామచంద్రయ్య నిర్వహణలో స్వచ్ఛత కార్యక్రమం

చేవెళ్ల,మార్చి 10 (విజన్ ఆంధ్ర): గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతే ప్రజా పాలన కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి చెత్తను తొలగించి రోడ్లను పరిశుభ్రంగా మార్చారు. గ్రామాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యవంతమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి లింగం, వార్డు సభ్యులు కుమ్మరి గోపాల్, కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, గోటూరి

మల్లేశ్వరి హనుమంత, పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కావలి సత్యనారాయణ, బుడ్డనోళ్ల కుమార్, గజ్జల యాదయ్య, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మంగపేటలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా ఎనగందుల శ్రీనివాస్ ఎన్నిక

ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి సునీల్

మంగపేట మార్చి10; (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ : మంగపేట మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికలను సంఘ నాయకుడు కొత్తపల్లి సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించగా గంపోనిగూడెం గ్రామానికి చెందిన ఎనగందుల శ్రీనివాస్ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

ఎన్నికల అనంతరం జిల్లా స్థాయి నాయకుల సమక్షంలో మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జంపాల రవీందర్, సత్యనారాయణ, వెంకటేష్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ ఐక్యంగా పని చేస్తూ నాయి బ్రాహ్మణ సేవా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మండల కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా ఓదెల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సన్నాయిల పురుషోత్తం ప్రధాన కార్యదర్శిగా ముక్కెర నరేష్, సహాయ కార్యదర్శిగా కొట్నాల హరికృష్ణ, కోశాధికారిగా అక్కినపల్లి సురేష్, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి సునీల్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి సంఘ సభ్యులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

పశువులకు వ్యాధులు సోకకుండా ఉచిత ఎఫ్ఎండి టీకాలు వేయించాలి

పాల ఉత్పత్తి పెంచడానికి రైతులంతా పాడి సంపద పెంచాలి

బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 10: ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం పోతారం (ఎస్) గ్రామంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణకు ఎఫ్ఎండి టీకాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందిరా మహిళా శక్తి పరమేశ్వర సిమెంట్ బ్రిక్స్ ఇండస్ట్రీ ప్రారంభించారు.అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పక్షాన రాష్ట్రంలో పశు సంపద పెంచడానికి వ్యాదులు నివారించడానికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేసే ఎఫ్ఎండి టీకా ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు.పాడి పంట వ్యవసాయానికి అనుబంధంగా ఆవులు పెంచే కార్యక్రమం ఎప్పటి నుండో ఉందని రైతులను కోరుతున్న ఎరువులకు ఉపయోగపడి, మన ఆరోగ్యాన్నిచ్చే పాల ఉత్పత్తి పెంచడానికి రైతులంతా పాడి సంపద పెంచాలన్నారు.ఆవుల పెంపకం ప్రోత్సహించాలని,తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం బర్రెలు ఆవులు కొనుగోలు చేయడానికి సహకరిస్తుందన్నారు. తెలంగాణ లోని పాడి సంపద పెంచడానికి ఉపయోగపడాలని, క్యాంప్ ఆఫీస్ లో జెర్సీ ఆవు ఉందని అది ఆరు లీటర్ల పాలు ఇస్తుందన్నారు.ప్రజా పాలన ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ చేపట్టిందని,ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ,అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.పర్యావరణాన్ని కాపాడాలి, ప్లాస్టిక్ నిర్మూలించేలా కృషి చేయాలి,ప్రతి గ్రామానికి స్టీల్ బ్యాంక్ అందజేశం దానిని వినియోగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సంఖ్య పెరగాలని,ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల అధికారులతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంచి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు గ్రామ సర్పంచ్ మామిడి చంద్రకళ ఉపసర్పంచ్ బొమ్మ గాని చంద్రకళ కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంపు కోసం మార్చి 13న నిరాహార దీక్ష

- ఛలో హైదరాబాద్‌కు వికలాంగుల పిలుపు

- ఎన్.పి.ఆర్.డి జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు

జహీరాబాద్ మార్చ్ 10 (విజన్ఆంధ్ర) : వికలాంగుల పెన్షన్‌తో పాటు చేయూత పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 13న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద వికలాంగుల సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడిచినా వికలాంగుల పెన్షన్లు పెంచడంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. 2023 డిసెంబర్ నుంచే పెన్షన్ పెంపు అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఆ హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రభుత్వం వికలాంగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కొత్త పెన్షన్లు మంజూరు కోసం గత 26 నెలలుగా చేయూత లబ్ధిదారులు ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే పెన్షన్

పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షన్ మరియు బడ్జెట్ పెంపు కోసం మార్చి 13న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షలో జిల్లాలోని వికలాంగులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొనింటి నర్సిములు పిలుపునిచ్చారు.

ప్రజా పాలన- ప్రగతి పాలన పై కార్యచరణ

-ఎంపీడీవో చంద్రశేఖర్

ముధోల్:10మార్చ్:విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పై ఎంపీడీవో చంద్రశేఖర్ కార్యచరణ చేపట్టారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల్లో గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, శానిటైజర్, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు తదితర కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. 99 రోజుల్లో గ్రామాల్లో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం పలు సలహాలు, సూచనలను అందజేశారు. ఈ సమావేశంలో ఏపీవో శిరీష, హౌసింగ్ ఏఈ మనోజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

ముధోల్:మార్చ్ 10:విజన్ ఆంధ్ర : బైంసా –బాసర జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విట్టోలి తాండ నుండి ద్విచక్ర వాహనంపై అవినాష్, అంజలి దంపతులు, ఇద్దరు కుమార్తెలు మహారాష్ట్ర లోని కడికి గ్రామానికి వెళుతుండగా. బాసర నుండి బైంసాకు వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనాన్ని ఒకేసారి ఢీ కొట్టింది. దీంతో అవినాష్ అంజలి, ఇద్దరు కుమార్తెలకు తీవ్ర గాయాల పాలయ్యారు వెంటనే స్థానికులు బైంసా ఆసుపత్రికి తరలించగా అవినాష్, ఇద్దరు కుమార్తెలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. భార్య అంజలి ముధోల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈమేరకు కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

నారెడ్డి మోహన్ రెడ్డి గారి మృతి పట్ల షబ్బీర్ అలీ సంతాపం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 10 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా రామారెడ్డి మాజీ జెడ్పిటిసి, పోసానిపేట వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారెడ్డి మోహన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ దురదృష్టకర వార్త తెలిసిన వెంటనే షబ్బీర్ అలీ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మోహన్ రెడ్డి తో ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, పార్టీకి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.మోహన్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. నిరంతరం ప్రజల కోసం పరితపించే గొప్ప నాయకుడిని మనం కోల్పోయాము. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను,మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో దైవం ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభంజనంలో కామారెడ్డి జిల్లాలో 22 మండలాలు ఉండగా రామారెడ్డి నుండి కాంగ్రెస్ పార్టీ తరపున జడ్పిటిసిగా గెల్పొందారు. టిఆర్ఎస్ సభ్యులు విభేదించినప్పటికీ, జిల్లాలో జరుగుతున్న పలు సమస్యలపై ఆయన గల మెత్తెవారు ఒకే ఒక్కడుగా జిల్లా పరిషత్ లో ఉండి పేరు ప్రత్యర్థులు సంపాదించుకున్న ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తెలుగులోటని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది.

రోడ్డు ప్రమాదంలో మాజీ జడ్పీటీసీ మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 10 (విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ మృతి చెందడంతో కామారెడ్డి జిల్లాలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.మెదక్ జిల్లా తూప్రాన్ ప్రాంతంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల మాజీ జడ్పీటీసీ, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి మృతి చెందారు. గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీగా గెలుపొంది.. జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా ఐదేళ్లపాటు పనిచేశారు. నారెడ్డి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ఈ సంస్థ ద్వారా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించేవారు. దీంతో ఆయనను పార్టీలకతీతంగా అందరూ అభినందించేవారు. ఆయన మృతితో రామారెడ్డితో పాటు కామారెడ్డి జిల్లాలో విషాద ఛాయలు అలుముకున్నాయి."

పరిశ్రమలలో భద్రత ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

పరిశ్రమల ఉప తనిఖీ అధికారి శ్రీదేవి

- జాతీయ భద్రతా వారోత్సవాలు

-దశమి లాబరేటరీస్‌లో ఎన్టీఆర్ఎఫ్ బృందాల మాక్ డ్రిల్

చిట్యాల మార్చ్ 10(విజన్ ఆంధ్ర) ; పరిశ్రమలలో భద్రత ప్రమాణాలకు యాజమాన్యాలు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని పరిశ్రమల ఉప తనిఖీ అధికారి శ్రీదేవి అన్నారు.జాతీయ భద్రత వారోత్సవాల భాగంగా మంగళవారం నాడు చిట్యాల మండలం వెలిమేనేడు గ్రామ పరిధిలోని దశమి ల్యాబొరేటరీస్ లో ఎన్డీఆర్ఎఫ్ బృందం చే మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశ్రమల ఉప తనిఖీ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అలాగే పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.పరిశ్రమల్లో కెమికల్ లీకేజ్,ఫైర్ వంటివి సంభవించిన సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు.కంపెనీ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ కుమారస్వామి మాట్లాడుతూ కంపెనీలో భద్రతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని ఉద్యోగులకు ప్రమాద సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఉద్యోగుల భద్రత కోసం కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం అదనపు ఎస్పీ రమేష్,ఎన్డీఆర్ఎఫ్ ఇంచార్జి,తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, జిల్లా ఇండస్ట్రీస్ జిఎం సతీష్,ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జంగయ్య,జిల్లా అగ్నిమాపక అధికారి సాయి దీపక్, పిసిబి అధికారి పురుషోత్తం,ఎస్.ఐ రవికుమార్,దశమి ల్యాబ్స్ ఇంచార్జ్ మదన్మోహన్ రెడ్డి,ప్రొడక్షన్ ఇంచార్జ్ జగన్మోహన్ రెడ్డి,సేఫ్టీ డిపార్ట్మెంట్ జిఎం శివకుమార్,సేఫ్టీ ప్రతినిధులు లక్ష్మణ్,కార్తీక్ నాయుడు,కంపెనీ ఉద్యోగులు,ఎన్టీఆర్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు

- రాష్ట్ర, జిల్లా నాయకులకు ఘన సన్మానం

జహీరాబాద్ మార్చి 10 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఎరుకల రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో నూతనంగా ఎన్నికైన ఎరుకల ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా బైపాస్ రోడ్డులో ఉన్న అయోగ్ భవన్‌లో జరిగిన జిల్లా సమావేశంలో కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డ్ సభ్యులను సంఘ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎరుకల ప్రజాప్రతినిధులైన అన్నారం కిషన్, సదాశివపేట్ నర్సింలు, కోహీర్ శ్రీకాంత్ కౌన్సిలర్లు మరియు వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండ్లాపురం గోపాల్, రాష్ట్ర సలహాదారు కెంపుల రాజు ఆధ్వర్యంలో నిమ్మల కిష్టయ్యను తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మరియు జిల్లా ఇన్‌చార్జ్‌గా ఎన్నుకుని ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే రాష్ట్ర కార్యదర్శిగా కెంపుల తుల్జారాం, జిల్లా ఉపాధ్యక్షుడిగా రాములు, జిల్లా ఎరుకల యూత్ ప్రధాన కార్యదర్శిగా జగన్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సారోళ్ల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సార్ల రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, విట్టల్, రాములు, జిల్లా కోశాధికారి మహేష్, రాష్ట్ర ఎరుకల యూత్ అధ్యక్షుడు కుతాడి విశ్వనాథ్, జిల్లా ఎరుకల యూత్ అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు. అదేవిధంగా కుల పెద్దలు రిటైర్డ్ ఎస్సై అంజన్న, పోషన్న, మానయ్య, ప్రవీణ్, బక్కన్న, శివన్న, నరేందర్ తదితరులు, ఎరుకల కులస్తులు, యువకులు, బంధుమిత్రులు హాజరై నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు, రాష్ట్ర––జిల్లా నాయకులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ ని వెంటనే అరెస్ట్ చేయాలి

విలేకరుల సమావేశంలో బాధితుడు ఆవేదన..

ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి10:(విజన్ ఆంధ్ర) : ప్రజలను,కిరాణా వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేస్తు...డబ్బులు వసూలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ పై వెంటనే తగు చర్యలు తీసుకోవడంతో పాటు అరెస్టు చేయాలని నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన బాధితుడు ముక్క శ్రీనివాస్ జిల్లా అధికార యంత్రంగానికి విజ్ఞప్తి చేశారు. సదరు ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ చేస్తున్న అరాచకాలు, భయభ్రాంతులకు గురి చేస్తూ పెడుతున్న ఇబ్బందులతో భరించలేకపోతున్నామని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వాపోయారు. గత 45 సంవత్సరాల నుంచి కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవిస్తున్న తన వద్దకు 2025 డిసెంబర్ 15న తాను, కిరాణా షాపు వద్ద ముగ్గురు కస్టమర్లు ఉండగా ఎక్సైజ్ శాఖ ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ జుల్ఫికర్ అహమ్మద్ ఒక కానిస్టేబుల్, డ్రైవర్ కలిసి తనిఖీ పేరిట నా దుకాణంకు వచ్చి తినే బెల్లాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరు కస్టమర్లను దుకాణం నుంచి వెళ్ళిపొమ్మని బెదిరించి, ఒక కస్టమర్ ను దుకాణం గోదాంకు తీసుకువెళ్లి, దాడి చేసి ఇంకా బెల్లం ఎక్కడ ఉందని, చెప్పాలంటూ బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. నేను కిరాణా సామాను కోసం వచ్చానని చెప్పినా కూడా వినకుండా ఆయనపై దాడి చేస్తూ.. రూపాయలు 28 వేల విలువ గలవి10 కేజీల యాలకులు,రూపాయలు ఏడు వేల విలువ గల పది కేజీల బాదం పలుకులు, అదేవిధంగా డ్రైవర్ కానిస్టేబుల్ కు ఇంటి కోసం సరుకులు అని ఐదువేల రూపాయల కిరాణా సామాను నాలుగు కవర్లలో నింపుకొని వెళ్లారని తెలిపారు.అంతే కాకుండా తాహసిల్దార్ వద్ద బైండోవర్ చేస్తే రూపాయలు రెండు లక్షల పైనే అవుతుందని,తాను 50 వేలకే చేస్తానని చెప్పి, ఈనెల 5వ తేదీన రూపాయలు 50 వేల చాలాన కట్టడం

జరిగిందన్నారు.ఇవే కాకుండా ఆయనకు సొంతానికి మరో 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని,గత మూడు రోజుల నుంచి తన వాట్సాప్ కాల్ ద్వారా, తన సిబ్బంది ఫోన్ ద్వారా మరో 50 వేలు ఇవ్వాలని..ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే నేరడిగొండ మండలంలో ఏ లిక్కర్ కేసు, ఏ గంజాయి కేసు నమోదైన నీ పైన కూడా కేసు నమోదు చేసి, నిన్ను జైలుకు పంపిస్తానని వేధింపులకు గురి చేయడంతో వారి నెంబర్ ను బ్లాక్ లో పెట్టడం జరిగిందన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు భయంతో నా దుకాణంను మూసివేసి ఉంచుతున్నానని తెలియజేశారు. ఇంతటి ఇబ్బందులకు గురి చేస్తున్న క్రమంలో ఈ విషయంపై జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ లకు ప్రజా ఫిర్యాదుల విభాగం ద్వారా సీఐపై ఫిర్యాదు చేసిన, ఇప్పటికి మూడు నెలలు కావస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇప్పటికైనా సదరు ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ జుల్ఫికర్ అహ్మద్ పై చర్యలు తీసుకొని ఆయనను అరెస్టు చేసి, నాతోపాటు నాలాంటి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వివో భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

-ముథోల్ ఇంచార్జి ఎంపిడివో చంద్రశేఖర్

ముథోల్ :మార్చ్ 10:విజన్ ఆంధ్ర : మహిళా సమైక్య భవన నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని మచ్కల్ గ్రామంలో రూ 10 లక్షలతో నిర్మిస్తున్న వివో భవనము, గ్రామపంచాయతీ భవనము నిర్మాణ పనులతో పాటు గ్రామ ఉపాధి నర్సరీ, ఇంద్రమ్మ గృహాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివో భవనంతో పాటు గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు పని జరిగే చోట ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ఇంద్రమ్మ ఇళ్ల పనులను లబ్ధిదారులు పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి పనులు జోరందుకున్నాయని కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. సర్పంచ్ ఆత్మ స్వరూప్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్మ స్వరూప్, నాయకులు గోవింద్ పటేల్, శ్రీధర్ సూర్య వంశీ, ఉపాధ్యాయులు అబ్దుల్ ఆహాద్, గంగాధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం
మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం

- అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

సంగెం మార్చి 10 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం మండలంలోని గవిచర్ల గ్రామంలోని పీఎం శ్రీ మాడల్ స్కూల్ ను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సందర్శించి పరిశుభ్రత పాటించాలని చెబుతూ క్లీనింగ్ పనులు చేపట్టారు. అనంతరం బాలికల హాస్టల్ ను సందర్శించి స్టోర్ రూమ్ తనిఖీ చేసి సరుకులు నిల్వ, సమయానికి అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. మెనూ కచ్చితంగా పాటించాలని, విద్యార్థినులకు సమయానుసారం సదుపాయాలు అందజేయాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం పెట్టుకుని, లక్ష్యసాధనకు శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాలు డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు సావాసాల వైపు వెళ్లకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం మత్తు పదార్థాలకు దూరంగా వుండి బంగారు భవిష్యత్తును నిర్మిచుకోవాలన్నారు. అనంతరం ఎసిపి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణను మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే అందరు లక్ష్యం కావాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం సరదాగా మొదలై వ్యాసనంల మారి చివరకు జీవితాన్ని నాశనం చేస్తాయని తెలిపారు. అదేవిధంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వినియోగం ద్వారా భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారే పరిస్థితి నెలకొందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తు లక్ష్యాలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. .గ్రామాల్లోని పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. పోలీసులు విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాసిపాక సదయ్య, తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో రవీందర్, ఎంఈఓ నరసింహచార్యులు, ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్, లీగల్ టీం ఎస్సై, వార్డు మెంబర్లు భాషిపాక అశోక్, అచ్చ వర్ష, యారా పూజిత, ఎల్దొండ రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఎక్కడ ప్రశ్నించిన బిజెపి నాయకులు

- ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన చేపడతాం

- తాసిల్దార్ మాలతి కి వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

చిన్న శంకరం పేట మండలం (విజన్ ఆంధ్ర):10: కాంగ్రెస్ పార్టీ రైతులకు భరోసా ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకు శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు పట్లూరి రాజు ఆధ్వర్యంలో తాసిల్దార్ మాలతి వినతి పత్రం అందించారు ప్రభుత్వం స్పందించి త్వరగా రైతు భరోసా ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతామని బిజెపి మండల అధ్యక్షులు రాజు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు జనగామ మల్లారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాగా గౌని సురేష్ గౌడ్ జిల్లా నాయకులు లింగం గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి నైనబోయిన దశరథ్ రోడ్ల నరేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు మండల ఉపాధ్యక్షులు మేడి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు ఎస్సీ మోర్చా అధ్యక్షులు కరల స్వామి ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు తాళ్ల శివశంకర్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ కుమ్మరి స్వామి మెట్టు నరసింహులు మేకల రమేష్ యాదగిరి వనం నరసింహులు తదితరులు పాల్గొన్నారు

కొల్లాపూర్ లో 640 గ్రాముల గంజాయి పట్టివేత!

కొల్లాపూర్ మార్చి 10 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో చుక్కాయిపల్లి రోడ్డు లో ఇద్దరు వ్యక్తులు బైక్లపై గంజాయిని తరలిస్తున్నారని కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్ కు అందిన ముందస్తు సమాచారం మేరకు కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్, పోలీసులు ప్రత్యేక నిఘాతో బైకులపై గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు మరో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు గంజాయి సరఫరా చేస్తున్న విషయం రుజువు అవడంతో, వారి నుండి 2 వాహనాలను, 6 సెల్ ఫోన్లను పట్టుకుని సీజ్ చేశారు. ఈ విషయాన్ని కొల్లాపూర్ ఎస్సై జిల్లా పోలీస్ అధికారులకు తెలియజేశారు. కొల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో నాగర్ కర్నూల్ పోలీస్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ, 640 గ్రాముల గంజాయి పట్టివేత ఏడుగురు వ్యక్తుల పై కేసు నమోదు 6 మొబైల్ ఫోన్లను సీజ్ చేసిన వివరాలను మీడియాకు తెలియజేశారు. ముందుగా తేదీ 10.03.2026 మంగళవారం నాడు కొల్లాపూర్ మండల ఎస్ఐ బండారి సురేష్ కు కొల్లాపూర్ పట్టణం లోని చుక్కాయిపల్లి రోడ్డులో ఇద్దరు వ్యక్తులు ఒక మోటార్ సైకిల్ పై కొంత గంజాయి తీసుకు వస్తున్నారని ఖచ్చితమైన ముందస్తు సమాచారం కొందరు వ్యక్తులు అందించారు. దీనితో కొల్లాపూర్ ఎస్ఐ బండారి సురేష్ పైఅధికారులకు సమాచారం ఇచ్చి, ఆయనతో పాటు సిబ్బందిని వెంట పెట్టుకుని గుర్తు తెలియని వ్యక్తులు అందించిన సమాచారం మేరకు ఆ ప్రాంతానికి వెళ్లి కొద్ది దూరంలో ఎవరికి కనిపించ కుండ ఉండీ కాపలా కాసారు.ఆ సమయంలో అనుమానిత వ్యక్తులు బుల్లెట్ బండి నెంబర్ టీజీ 31 బి 1579 గల దానిపై నలుపు రంగులో ఉన్న పాలిథిన్ కవర్ ను బుల్లెట్ బైక్ పైన పెట్టుకొని వస్తుండగా మఫ్టీలో ఉన్న కొల్లాపూర్ పోలీస్ సిబ్బంది అట్టి వ్యక్తులను అడ్డగించి పట్టు కోవడానికి వెళ్ళగా, అట్టి వ్యక్తులు పోలీస్ వారిని చూసి వారి బైక్పై ఉన్న నల్లరంగు కవర్ ను కింది పడ వేసి పారి పోతుండగా పోలీసులు వారిని వెంటాడి అదుపులోకి తీసుకున్నారని డిఎస్పి బుర్రి శ్రీనివాసులు తెలియజేశారు.పోలీస్ సిబ్బంది అదుపు లోకి తీసుకున్న అట్టి వ్యక్తులను విచారించగా బోగిని పవన్ తండ్రి భీసన్న, వయస్సు : 26 సం.లు, కులం: బోయ, వృత్తి: వ్యవసాయం, నివాసం వెంకటేశ్వర కాలనీ, కొల్లాపూర్ టౌన్ , మరొక వ్యక్తి జలకం కార్తీక్ కుమార్ తండ్రి ఈదన్న, వయస్సు 21 సంవత్సరాలు, కులం: తెలుగు, వృత్తి: కోళ్ళఫారం వ్యాపారం, నివాసం పాతబస్టాండ్, కొల్లాపూర్ టౌన్ అని చెప్పినట్లు డీఎస్పీ తెలియజేశారు. అలాగే అట్టి వ్యక్తులను నిశితంగా విచారించగ వారు తమను పట్టుకోవడానికి కాపలా కాసిన పోలీసులను చూసి తాము పారిపోతూ పడవేసిన ఆ నల్లటి రంగు కవర్ లో నిషేదిత గంజాయి,,గంజాయి పాకింగ్ కోసం చిన్న చిన్న కవర్స్ ఉన్నవని పోలీసుల సమక్షంలో ఒప్పుకున్నారు. అని డీఎస్పీ శ్రీనివాసులు మీడియా ముందు తెలియజేశారు.బోగిని పవన్, జలకం కార్తీక్ కుమారులు గత కొన్ని సంవత్సరాల నుండి కర్ణాటక లోని బీదర్ కు కొల్లాపూర్ నుండి బైకు పై వెళ్లి అక్కడ ఒక కిలో గంజాయిని 24,000/- రూపాయల చొప్పున కొనుక్కొని కొల్లాపూర్ కు మోటార్ బైక్ పైననే తేచ్చి అట్టి గంజాయిలో కొంత వారు సేవించి మిగతా గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్ లలో ప్యాక్ చేసి ఒక ప్యాకెట్ 500/- రూపాయల చొప్పున అవసరమైన వారికి అమ్మి డబ్బు సంపాదిస్తున్నట్లు పవన్, కార్తీక్ కుమారులు తెలియజేశారని డిఎస్పి శ్రీనివాసులు విలేకరులకు తెలియజేశారు.పోలీసులు చేసిన విచారణలో భోగిని పవన్, జలకం కార్తీక్ కుమారులు తెలిపిన సమాచారం ప్రకారం, వారి లాగే వారితో పాటు కొల్లాపూర్ పట్టణ చుట్టూ పక్కల గ్రామం లోని కొంత మంది యువకులు పిన్నం శెట్టి కిరణ్ తండ్రి శ్రీనివాసులు, పిన్నం శెట్టి అరుణ్ తండ్రి శ్రీనివాసులు, కోటకొండ వినోద్ అలియాస్ బబ్లు తండ్రి కురుమయ్య, జూపల్లి కృష్ణ వంశీ తండ్రి చంద్రశేఖర్ , లింగాల మండలానికి చెందిన చీర్ల జగదీశ్ తండ్రి బుచ్చయ్య గంజాయికి బానిస అయ్యి పై వ్యక్తులు లాగే వ్యాపారం చేస్తూ అక్రమంగా అధిక మొత్తంలో డబ్బులు సంపాదిస్తున్నారు అని పవన్ కార్తీక్ కుమారులు తెలియజేశారని డిఎస్పి శ్రీనివాసులు తెలియజేశారు.పవన్ కార్తీక్ కుమారులు తెలిపిన వివరాల ప్రకారం వారు అందరూ మంగళవారం రోజు 10-3-2026 న కొల్లాపూర్ లోని పిన్నం శెట్టి కిరణ్ తండ్రి శ్రీనివాసులు ఇంట్లో ఉన్నారని పోలీసులకు తెలుపగా కొల్లాపూర్ సిఐ మహేష్ ,ఎస్ఐ సురేష్ లు పోలీసు సిబ్బందిని వెంట పెట్టుకుని వెళ్ళి వారందరినీ అదుపులోకి తీసుకొని విచారించగా వారంతా గంజాయి సేవిస్తూ గంజాయిని అమ్ముకుంటూన్నట్లు వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు అని డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు విలేకరులకు తెలియజేశారు. దీనితో వారందరిపై క్రైమ్ నెంబర్ 49/2026 యు /ఎస్ 27(బి), 8(సి) ఆర్/డబ్ల్యూ 20(బి)(ఆఐ) (ఎ) ఆఫ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్-1985 కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో నమోదు చేసినట్లు, వాళ్ల నుండి 640 గ్రాముల గంజాయిని స్వాధీనపరచుకొని ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసినట్లు వారి వద్ద నుండి 6 మొబైల్ ఫోన్లను రెండు టూ వీలర్స్ వాహనలను సీజ్ చేసినట్లు నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మీడియా సమావేశం లో విలేకరులకు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీనివాసులతో పాటు కొల్లాపూర్ మండల పోలీస్ సిఐ మహేష్ ఎస్సై బండారి సురేష్ ఈ గంజాయి పట్టివేత నిందితుల పట్టివేతలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్చ్ 10న భువనగిరి పట్టణంలో వార్డు సమస్యలపై రేపటినుండి ఇంటింటికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

భువనగిరి పట్టణంలో 35 వార్డులలో వార్డులోని సమస్యలను తెలుసుకోవడానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వార్డులను సర్వే చేస్తూ ఇంటింటికి సిపిఎం కార్యకర్తలు వస్తున్నారు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ, పట్టణంలోని అనేక సమస్యలు వెలికి తీసి వాటి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని వార్డులోని సమస్యలను ప్రజలను చైతన్యపరిచి వాటిపై ఉద్యమాలు చేద్దామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య ఎన బోయిన లింగం మూర్తి వల్దాస్ వెంకటేష్ కొత్త లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దుబ్బగూడ గ్రామంలో వివో భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి, మార్చి 10, (విజన్ ఆంధ్ర): ఇంద్రవెల్లి మండలం దుబ్బగూడలో 10 లక్షలతో వివో బిల్డింగ్ నిర్మాణానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. నాణ్యతతో త్వరగా నిర్మించుకోవాలని, మహిళలు సంఘం సమైక్య మీటింగ్స్ పెట్టుకోవడానికే ప్రత్యేక భవనాలు ప్రజా ప్రభుత్వం కల్పిస్తుంది అని ఆయన అన్నారు. మహిళలను ఆర్థికంగా బలపరచడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళా సమైక్య సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బందెల దొడ్డిగా మారిన పాఠశాల ఆవరణం

- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

- పట్టిపట్టనట్టు వున్న గ్రామ సర్పించ్

కోదాడ, (మోతే) మార్చి 10 (విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా మోతె మండలం నాగయ్య గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పాతభవనం ప్రస్తుతం పాడుబడి పశువులదొడ్డిగా మారింది అని స్కూల్ పిల్లలు తల్లిదండ్రులకు తెలియపరచటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల సమీపాన్ని పశువుల దొడ్డిగా మార్చితె బాగోదు దానిని మార్చాలని పశువుల యజమానికి చెప్పిన ఫలితం లేకపోవటంతొ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలతొ సర్పంచ్ కు తెలియ పర్చినా కానీ పట్టి పట్టనట్టే వున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎలాగైనా ఆ స్కూల్ ఆవరణం నుండి పశువులను వాంచాలని కోరుతున్నారు.

గిరిజన భూములపై అక్రమ కబ్జాలు ఆపాలి

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 10: రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల భూములపై గిరిజనేతరులు చేస్తున్న అక్రమ దాడులు ఆందోళనకరమని తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణా నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసి గిరిజన సమస్యలపై వినతి పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన చట్టాలు కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా గిరిజనులకు అన్యాయం జరిగితే కమిషన్ తక్షణమే స్పందించి న్యాయం చేయాలని కోరారు. గిరిజనుల హక్కుల పరిరక్షణలో సేవాలాల్ సేన ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అశ్వాపురం మండలం తురుముల గూడెం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన దంపతులు బానోత్ పుల్లమ్మ, లక్ష్మా ఎదుర్కొంటున్న భూ వివాదాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. 1999లో అశ్వాపురం మండలం పరిధిలోని గొల్లగూడెం గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 281లో సుమారు 3.10 గుంటల భూమిని ప్రభుత్వం వారికి కేటాయించిందని చెప్పారు. అయితే కొంతమంది గిరిజనేతరులు గిరిజన చట్టాలకు విరుద్ధంగా ఆ భూమిని అక్రమంగా కబ్జా చేశారని ఆరోపించారు.కాబట్టి కబ్జాకు పాల్పడిన వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి భూమిని తిరిగి గిరిజనులకు అప్పగించాలని కమిషన్‌ను కోరారు. అలాగే గిరిజన ప్రాంతాలలో 1/70 చట్టం, ఎల్‌టిఆర్ చట్టం, పెసా చట్టం పటిష్టంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, అశ్వాపురం మండల గౌరవ అధ్యక్షులు గూగుల్ మోహన్ నాయక్, బానోత్ లక్ష్మా, బానోత్ పుల్లమ్మ, భూక్యా దేవాసింగ్ నాయక్, నాగరాజు నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

- చర్ల మండల పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం

చర్ల, మార్చి 10 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో గల మేజర్ పంచాయతీ నందు తొంబై రోజుల పరిపాలన పై మండల అధికారుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది, ఈ సభలో ప్రజలు సమస్యలపై అధికారులతో చర్చించారు, విద్య, వైద్యం, మౌలిక వసతులు కచ్చితంగా కల్పించాలని కోరడం జరిగింది, ఈ సందర్భంగా ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ సమిష్టిగా మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు రాకుండా అధికారులందరూ విధి నిర్వహణ చెయ్యాలని అన్నారు , శాఖ పరమైన సమస్యలు ఉంటే కార్యాలయంలో కలిసి సమస్యలు పరిష్కరించుకునే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు, ఈ సభలో పలు అంశాలపై ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రణాళిక రూపొందిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన కొనసాగించడమే పంచాయతీ అధికారులుగా మా కర్తవ్యం అంటూ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం అన్నారు, అనంతరం ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించవలసిన పాలనలో ఇటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించే దిశగా కార్యరూపం దాల్చాలని ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేస్తామని, పంచాయతీ

పరిధిలో పరిష్కరించగలిగే సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు, సిడిపిఓ అధికారి చైతన్య మాట్లాడుతూ నూతన అంగన్వాడి సెంటర్ నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపులు జరిగితే ప్రభుత్వం నుంచి పర్మిషన్లు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని , అంగన్వాడి లో చదువుతున్న పిల్లలకు నీటి సదుపాయం కొరతగా ఉందని, రోజుకు కనీసం 10 క్యాన్లు అయినా పడతాయని పిల్లలకు పోషకాహారం అందించడంలో మా అంగన్వాడీ టీచర్లందరూ బాధ్యతయుతం గా పనిచేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖా పరమైన అధికారులు ,మేజర్ పంచాయతీ కార్యదర్శి టి సురేష్, మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చాలి

--మాస్టర్ జి, రాజ్యాంగం అంజన్న, జింక శ్రీధర్

వేములవాడ ఆర్ సి 10 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్రంలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు, అలాగే పై చదువుల్లో కూడా భారత రాజ్యాంగాన్ని ప్రత్యేక సబ్జెక్టుగా పాఠ్యాంశాలలో చేర్చాలని జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం మరియు విశ్వజన కళామండలి విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో ప్రారంభించిన పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగం రథయాత్ర 13వ జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న కెవిపిఎస్, బహుజన సేన మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు రథయాత్ర బృందాన్ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాలలో భారత రాజ్యాంగాన్ని చేర్చి ప్రజలందరికీ రాజ్యాంగం గురించి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించి తమ డిమాండ్లను ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ పరిశీలిస్తామని తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమాండర్ మాస్టర్ జి, రాజ్యాంగం అంజన్న, జై భీమ్ మహాసేన మానవ హక్కుల పరిరక్షణ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్తేరు రాణి, సలహాదారులు వై. అలెగ్జాండర్ ప్రభు, బాలస్వామి, ఉపాధ్యక్షురాలు యాదక్క, రాబర్ట్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, బహుజన సేన వ్యవస్థాపకులు జింక శ్రీధర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన గోదేశి సురేష్

నడిగూడెం మార్చ్10 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలో చెన్నకేశవపురం గ్రామ పంచాయతీ నూతన సెక్రటరీ గా బాధ్యతలు స్వీకరించిన గోదేశి సురేష్ కి గౌరవంగా ఆహ్వానించి శాలువాతో సన్మానం చేసిన సర్పంచ్ గోసుల రాజేష్ గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర చాలా కీలకమని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య, వార్డు మెంబర్లు పప్పులు ఉపేందర్, పప్పుల ఉమా, కలకొండ మనోజ్, పాల్గొన్నారు.

కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ గౌడ్ కరస్పాండెంట్ శైలేందర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. విద్యార్థులచే క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్కేజీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అంబరన్నంటాయి.అనంతరం ప్రిన్సిపాల్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక

నడిగూడెం మార్చ్ 10 (విజన్ ఆంధ్ర) : స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులు పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తను తొలగించారు. తరగతి గదులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి: సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం మార్చి10 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సహకారంతో గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చొరవ కనభరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఎంపీటీ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనీషా, పోలేబోయిన విజయ నాగరాజు,

నాగవరపు సరస్వతి రాము, కాసాని సతీష్ శైలజ,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని వెంకన్న, గడ్డం మల్లేష్ యాదవ్,విజయ రామారావు,కాసాని శివకృష్ణ, దున్న రాజు, శ్రీరాముల శ్రీనివాస్, వేపూరి గవాస్కర్,వీరబాబు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ లో బీసీలకు 50వేల కోట్లు కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

చిలుకూరు మార్చి 10 :(విజన్ ఆంధ్ర) : అసెంబ్లీ బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఆధ్వర్యంలో చిలుకూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బిసి సబ్ ప్లాన్ ను వెంటనే ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. బడ్జెట్లో 50వేల కోట్ల రూపాయలు కేటాయించి వాటిని నిష్పక్ష పాతంగా ఖర్చు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిల సంక్షేమానికి ప్రతి సంవత్సరం 20వేల కోట్లు రూపాయలు చెప్పున ఐదు సంవత్సరాలకు గాను లక్ష కోట్ల రూపాయలను కేటాయించి ఖర్చు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీలన్నీ కాగితాలకే పరిమితం చేశారని దుయ్యబట్టారు. గత రెండు బడ్జెట్లలో 40 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా కేవలం 20 వేల కోట్లు మాత్రమే కేటాయించి అందులో 5వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. ఇంకా ఎంతకాలం మాయ మాటలతో బీసీలను వంచించే ప్రయత్నం చేస్తారని ఆయన ప్రశ్నించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ పుష్పలత కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిలుకూరు గ్రామ శాఖల కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ,చిలువేరు ఆంజనేయులు,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, బాలబోయిన మహేష్, మాదారపు కొండలు, కొండ రాములు, దొడ్డ నాగేశ్వర్ రావు, మాదారపు లక్ష్మయ్య, షేక్ జానీ, కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, షేక్ కాజా, కొడారు రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల నూతన ఆర్డీవో పార్థసింహారెడ్డిని కలిసిన రావులపల్లి సర్పంచ్

చేవెళ్ల,మార్చి 10 (విజన్ ఆంధ్ర): ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందిస్తూ సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలి అని రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఇటీవల చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె. పార్థసింహారెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా నూతన బాధ్యతల్లో ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు స్పందనతో వ్యవహరిస్తే గ్రామాల అభివృద్ధికి దోహదం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉప సర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు గోటూరి కుమార్ గౌడ్, బూర్ల శ్రీనివాస్, చందనెల్లి ప్రవీణ్, వడ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే వేముల వీరేశం

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై నకిరేకల్ నియోజకవర్గ సన్నాహక సమావేశం

- ఉగాదికి ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు నిర్వహించాలి: కలెక్టర్ చంద్రశేఖర్

- హెల్మెట్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధరించాలి:ఎస్పీ శరత్ చంద్ర పవర్

నకిరేకల్, నల్లగొండ జిల్లా మార్చ్ 10 (విజన్ ఆంధ్ర); పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మంగళవారం నాడు నకరేకల్ నియోజకవర్గంలోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక సన్నాహక కార్యక్రమంలో కలెక్టర్ బడుగు చంద్రశేఖర్,ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడానికి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు.సంకల్పంతో పని చేస్తే ప్రతీ కార్యక్రమం విజయవంతమవుతుందని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.నియోజకవర్గంలో గంజాయి సమస్య ఎక్కువగా ఉండేది ఇప్పటికి చాలా వరకు కట్టడి

చేశామని యువత తప్పుదారిలో పడకుండా అందరూ కలిసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.నకిరేకల్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని,చిట్యాల లో 30 పడకల ఆసుపత్రిని,రామన్నపేటలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఇప్పటికీ రేషన్ కార్డు రాని వాళ్ళు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.నకిరేకల్ పట్టణ భద్రత దృష్ట్యా తననిధుల నుంచి సీసీ కెమెరాల కోసం కోసం 30 లక్షల రూపాయల కేటాయించడం జరుగుతుంది అని తెలిపారు.కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి ప్రణాళికలో మొదటి 15 రోజులు గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణ ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ పరిష్కరణ కార్యక్రమం చేపట్టాలని అన్నారు.సమస్యలు లేని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించాలని ముందుగానే ఎంపీడీవోలు తహసిల్దార్లు నివేదిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ఉగాది సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు చేయాలని ఎక్కడైనా చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసి అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎస్పీ పవర్ మాట్లాడుతూ ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షితంగా చేరుకోండి యువత డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ తరఫున కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.హెల్మెంటు లేనందువల్ల చాలామంది చనిపోయారని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మన రక్షణ మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి,చిట్యాల,నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ లు పందిరి గీత రమేష్,చెవిగొని రజిత శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,కౌన్సిలర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు,ఎంపీడీవోలు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

బుధవారం, మార్చి 11 - 2026



త్వరలో సూపర్ స్పెషాలిటీ ..

ఆస్పత్రి ప్రారంభం..

2లో

- అండర్ గ్రౌండ్ పనులకు శంకుస్థాపన -యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు - వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు

హోటళ్లకు గ్యాస్ సిలిండర్ల ..

సరఫరా నిలిపివేత..!

-కమర్షియల్ సిలిండర్లపై కంపెనీల నియంత్రణ - ఆస్పత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం

-గృహ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు

-సిలిండర్ బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంపు

2లో

కల్లెడ వాగులో ..

ఇసుక దందా..

పాతాళ లోకం పోతున్న భూగర్భ జలాలు

ఆందోళన చెందుతున్న రైతులు

3లో

త్వరలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

అండర్ గ్రౌండ్ పనులకు శంకుస్థాపన

యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు

వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు

అధికారులతో మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష

వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 10(విజన్ ఆంధ్ర): వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు.భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్, అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు.గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు.వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్దిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లో కరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్‌పాయి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హోటళ్లకు గ్యాస్ సిలిండర్ల సరఫరా బంద్

వరంగల్ మార్చి10(విజన్ ఆంధ్ర) : దేశంలో గ్యాస్ సరఫరాపై పెట్రోలియం కంపెనీలు కొత్త నియంత్రణలు అమలు చేస్తున్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పరిమితం చేస్తూ హోటళ్లకు సరఫరా నిలిపివేయాలని డీలర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న గ్యాస్ నిల్వలను అత్యవసర అవసరాలకే వినియోగించాలని కంపెనీలు నిర్ణయించాయి. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్యాస్ నిల్వలను జాగ్రత్తగా వినియోగించేందుకు కొత్త మార్గదర్శకాలు అమలు చేస్తున్నారు. ప్రస్తుతం కమర్షియల్ సిలిండర్లను ఆస్పత్రులు, హాస్టళ్లకు మాత్రమే సరఫరా చేయాలని డీలర్లకు సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది. హోటళ్లు, రెస్టారెంట్లకు తాత్కాలికంగా సరఫరా నిలిపివేయాలని సూచించినట్లు సమాచారం.

గృహ వినియోగదారులకు ప్రాధాన్యం

ఈ నిర్ణయం వల్ల గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. గ్యాస్ వినియోగం సక్రమంగా ఉండేందుకు కొన్ని నియంత్రణలు కూడా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఒక సిలిండర్ బుక్ చేసిన తర్వాత మరో సిలిండర్ బుక్ చేసుకునే వ్యవధిని పెంచారు. గతంలో 21 రోజులు ఉండగా ఇప్పుడు 25 రోజులకు పెంచినట్లు అధికారులు తెలిపారు. గ్యాస్ వినియోగదారులు తమ ఆధార్ వివరాలతో ఈకేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి చేశారు. ఈకేవైసీ పూర్తి చేయని వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేయనున్నట్లు హెచ్చరించారు. అక్రమంగా గ్యాస్ నిల్వలు చేయకుండా నిరోధించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు. వినియోగదారులు వెంటనే ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని గ్యాస్ కంపెనీలు సూచిస్తున్నాయి.

కల్లెడ అకేరు వాగులో ఇసుక దందా

పాతాళ లోకం పోతున్న భూగర్భ జలాలు

ఆందోళన చెందుతున్న రైతులు

పర్వతగిరి, మార్చి 10 (విజన్ ఆంధ్ర): పర్వతగిరి మండలంలోని కల్లెడ శివారు అకేరు వాగులో ఇసుక దందా జోరుగా సాగుతోంది. కల్లెడ పాత బ్రిడ్జి నుండి దూప తండా పరివాహక ప్రాంతం వరకు ప్రవహిస్తున్నటువంటి అకేరు వాగు నుండి కొంతమంది రోజువారీగా ఇసుకను తరలిస్తూ లక్షల ఆదాయం గడుస్తున్నారు.పాతాళ లోకం పోతున్న భూగర్భ జలాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పోలీసు, రెవెన్యూ అధికారుల నుండి తప్పించుకుంటూ ప్రతిరోజు ఈ దందాకు పాల్పడుతున్నారు. ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ ఇష్టారాజ్యంగా తవ్వకాలు సాగుతున్నాయని స్థానిక గ్రామస్థులు, రైతులు ఆరోపిస్తున్నారు.పోలీసులు, ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఏసీపీ రవీందర్ రెడ్డి డ్రగ్స్

వరంగల్ /దుగ్గొండి, మార్చి, 10(విజన్ ఆంధ్ర) :డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల గిర్ని బావి, నాచినపల్లి, దుగ్గొండి, వెంకటాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలు డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడు సావాసాల వైపు వెళ్లకుండా యువత తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. గ్రామాల్లోని పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగిస్తున్న వారి సమాచారాన్ని పోలీసులకు తెలుపాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థినుల ప్రతిభ

పర్వతగిరి, మార్చి 10 (విజన్ ఆంధ్ర) :వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్‌లోని పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థినులు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో ఈనెల 7 నుండి 9 వరకు నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ అండర్--14 బాలబాలికల టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచారు.

ఈ పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థినులు డి.ఎస్. సింధు ఉ జి. నందిని వరంగల్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నారు. వారు అద్భుతమైన ఆటతీరుతో సెమీఫైనల్ వరకు చేరుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.

రాష్ట్ర స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థినులను పాఠశాల తరఫున అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేసి సన్మానించారు. అలాగే పి.ఇ.టి ప్రశాంత్ ను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్

రాచకొండ అశోక్ చారి , కరస్పాండెంట్ గంజి మహేందర్ , డైరెక్టర్ రమేష్ , స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ ఆకుల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియు కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి పాఠశాలకు, జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థినులను అభినందించారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, స్కేల్, పెన్స్, పండ్ల పంపిణీ

వరంగల్ /వర్ధన్నపేట, మార్చి 10 (విజన్ ఆంధ్ర): ల్యాబర్తి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో కీ,శే, చిదుముల గట్టయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు , కుటుంబ సభ్యులు చిదుముల రవి, రేణుక, మణికంఠ, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, రైటింగ్ పాడ్స్, స్కేల్, పెన్స్, మరియు విద్యార్థులందరికీ, పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు ఒక్కటే వజ్రాయుధమని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటికి కృషి చేయాలని, ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసే, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, పాఠశాలలో విద్యార్థులపై ఉపాధ్యాయులు పెడుతున్న శ్రద్ధను

ప్రశంసించి మనబడి పిలుస్తుంది కార్యక్రమం ద్వారా చేస్తున్న వినూత్న కార్యక్రమాలను గూర్చి ప్రస్తావిస్తూ పాఠశాలకు వెన్నుదన్నుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ సి బి ఫౌండర్, చైర్మన్ మట్టపల్లి వాసుదేవరావు తల్లి ఉపేంద్రమ్మ చిత్రపటం కు నివాళులు అర్పించిన పర్వతగిరి సీఐ. బి రాజగోపాల్

పర్వతగిరి మార్చి 10 విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి చెందిన ఎంఆర్సిబి ఫౌండర్, చైర్మన్ మట్టపల్లి వాసుదేవరావు, దేవేందర్రావు, అశోక్ రావు తల్లి ఉపేంద్రమ్మ ఇటీవల మృతి చెందగా.... పర్వతగిరి సీఐ రాజగోపాల్ ఉపేంద్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. చౌటపల్లి సర్పంచ్ మట్టపెల్లి వెంకటేశ్వర్ రావు, జమాల్ పురం మాజీ సర్పంచ్ గోపాలరావు, మట్టపెల్లి వంశీ రావు తదితరులు పాల్గొన్నారు.

10 తరగతి విద్యార్థులకు తల్లిదండ్రులతో హాల్ టికెట్లను పంపిణీ ప్రధానోపాధ్యాయులు

పర్వతగిరి,మార్చి 10 (విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్‌డీఎఫ్ కల్లెడ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థుల హాల్ టికెట్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం తల్లిదండ్రుల చేతుల మీదుగా 10వ తరగతి హాల్ టికెట్లను స్వీకరించారు. ఈకార్యక్రమం భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో పరీక్షలకు హాజరుకావాలని చెప్పారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యభిచార కేంద్రంపై దాడి

వరంగల్ మార్చి10(విజన్ ఆంధ్ర) : సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్క్యూట్ హౌస్ రోడ్డులో గల ఓ అద్దె ఇంట్లో సాగుతున్న వ్యభిచార కేంద్రంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పేదరికాన్ని ఆసరాగా చేసుకుని ఇద్దరు బాధితులతో వ్యభిచారం నిర్వహిస్తున్న వేలేరు మండలం సదాశపల్లికి చెందిన తిమ్మపురం లలితను, విటులు పున్నం రాజు, సయ్యం అరుణ్ కుమార్ ను పోలీసులు పట్టుకున్నారు. ఏసీపీ మధుసూదన్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, ఎస్ఐ ఉప్పలయ్య బృందం ఈ దాడి చేపట్టింది. నిందితుల నుంచి 14, 100 రూపాయల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, 14 కాండోమ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. విముక్తి కలిగించిన బాధితులతో పాటు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం స్థానిక పోలీసులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు.

పెండ్యాల మురళి స్వప్న లను పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ చీదురు శంకర్

పర్వతగిరి, మార్చి 10 (విజన్ ఆంధ్ర): పర్వతగిరి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ చీదురు శంకర్ పర్వతగిరి గ్రామమునకు చెందిన పెండ్యాల మురళి స్వప్న దంపతులు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా వరంగల్ సంరక్ష హాస్పిటల్ నందు చికిత్స పొంది స్వగృహానికి వచ్చిన విషయం తెలుసుకొని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని, మనోధైర్యాన్ని కల్పించినారు. రోడ్డుపైప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణంకొనసాగించాలని తెలిపారు. గాయపడిన మురళి కృష్ణ లకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు కుసంరాంచందర్,గొలుసుల యాకయ్య,బొట్ల వీరస్వామి,బొట్ల కనుకరాజు,బొట్ల వెంకన్న మరియు తధితరులు పాల్గొనారు.

విద్యుత్ తీగలు తాకి రైతు మృతి

మృతదేహంతో ఇంటి ముందు కుటుంబ సభ్యుల ఆందోళన

ఇంటికి తాళం వేసి పరారైన రైతు

రెడ్డిపాలెం వద్ద ఉద్రిక్త పరిస్థితి

వరంగల్ / గీసుగొండ మార్చి10(విజన్ ఆంధ్ర): అడవి పందుల నుండి పంటను రక్షించుకునేందుకు పొలానికి అమర్చిన విద్యుత్ తీగలు తగిలి పక్క రైతు మృతి చెందిన ఘటన మొగిలిచర్లలో విషాదాన్ని మిగిల్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ మహానగర పాలక సంస్థ 15వ డివిజన్ పరిధిలోని బండారు కొమురయ్య కొత్తపేట రెవెన్యూ గ్రామంలో ఉన్న తన మొక్కజొన్న పంటను అడవి పందుల నుండి కాపాడుకునేందుకు పొలానికి విద్యుత్ తీగలు అమర్చాడు. అదే సమయంలో మొగిలిచర్ల గ్రామానికి చెందిన గాద శ్రీను తన పంట పొలానికి వెళ్లే క్రమంలో కొమురయ్య ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శ్రీను మృతదేహాన్ని తీసుకుని రెడ్డిపాలెంలో ఉన్న కొమురయ్య ఇంటి ముందు ధర్నా చేపట్టారు. అయితే ఘటన తెలిసిన వెంటనే కొమురయ్య తన ఇంటికి తాళం వేసి పరారైనట్లు స్థానికులు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు శ్రీను మృతదేహంతో మొగిలిచర్ల సర్కిల్‌లోని రుద్రమదేవి విగ్రహం వద్ద కూడా ఆందోళన చేపట్టడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న ఎనుమాముల పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం

అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

సంగెం మార్చి 10 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం మండలంలోని గవిచర్ల గ్రామంలోని పీఎం శ్రీ మాడల్ స్కూల్ ను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సందర్శించి పరిశుభ్రత పాటించాలని చెబుతూ క్లీనింగ్ పనులు చేపట్టారు. అనంతరం బాలికల హాస్టల్ ను సందర్శించి స్టోర్ రూమ్ తనిఖీ చేసి సరుకులు నిల్వ, సమయానికి అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. మెనూ కచ్చితంగా పాటించాలని, విద్యార్థినులకు సమయానుసారం సదుపాయాలు అందజేయాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం పెట్టుకుని, లక్ష్యసాధనకు శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాలు డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు సావాసాల వైపు వెళ్లకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం మత్తు పదార్థాలకు దూరంగా వుండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. అనంతరం ఎసిపి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణను మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే అందరు లక్ష్యం కావాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం సరదాగా మొదలై వ్యాసనంల మారి చివరకు జీవితాన్ని నాశనం

చేస్తాయని తెలిపారు. అదేవిధంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వినియోగం ద్వారా భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారే పరిస్థితి నెలకొందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తు లక్ష్యాలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. .గ్రామాల్లోని పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం విద్యార్థులతో పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాసిపాక సదయ్య, తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో రవీందర్, ఎంఈఓ నరసింహచార్యులు, ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్, లీగల్ టీం ఎస్సై, వార్డు మెంబర్లు భాషిపాక అశోక్, అచ్చ వర్ష, యారా పూజిత, ఎల్దొండ రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా మైనార్టీలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

ఖిలా వరంగల్ మార్చి10(విజన్ ఆంధ్ర): ఖిలా వరంగల్ తూర్పు కోటలో రంజాన్ మాసం సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద కుటుంబాలకు బియ్యం, నూనె, పప్పులు మరియు ఇతర అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా కందిమల్ల మహేష్ మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రేమ, సోదరభావం, సేవాభావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సౌహార్దంతో జీవించాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు తోడుగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్లా కిషోర్, ముడిదే

రఘు, బోలుగొడ్డు సతీష్, మెడిశెట్టి రాజేష్, పెసరు కుమారస్వామి, బోలుగొడ్డు అమృత్, రాజేష్, అనిల్, చిరంజీవి, ఏసిరెడ్డి రంజిత్, విజయ్ తదితర నాయకులు, కార్యకర్తలు మైనార్టీలు పాల్గొన్నారు.

గణపురం ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన బి. అశోక్

గణపురం ,మార్చి10(విజన్ ఆంధ్ర): గణపురం నూతన ఎస్ఐ గా బి. అశోక్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మొగుళ్లపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయనను గణపురం పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ రామగుండం సీపీ (ఐజీ ఇన్-ఛార్జ్) మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా కారణాలతో జరిగిన ఈ బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ రేఖ అశోక్ ను వేకెన్సీ రిజర్వ్ భూపాలపల్లి (వీఆర్)కు బదిలీ చేశారు. నూతనంగా నియమితులైన బి. అశోక్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : సీఐ ప్రవీణ్ కుమార్

వర్ధన్నపేట, మార్చి 10 (విజన్ ఆంధ్ర) : డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం అని నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, కట్రాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో కేవలం అభివృద్ధి పనులే కాకుండా, రేపటి పౌరులైన విద్యార్థుల భవిష్యత్తును కాపాడటం మా బాధ్యత అన్నారు.గ్రామాలలోని ప్రతి పాఠశాల డ్రగ్స్ రహితంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా మత్తుపదార్థాలు తీసుకున్నా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్ఐ సాయిబాబు, సర్పంచ్ బేతి సాంబయ్య, ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి, కార్యదర్శి రామారావు, డాక్టర్ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యం పట్ల పరిశుభ్రత అవసరం

ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.నీరజ

పర్వతగిరి మార్చి 10 విజన్ ఆంధ్ర): పర్వతగిరి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి నివేదిక భాగంలో మంగళవారం చాపల తండా అంగన్వాడి సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.నీరజ తనిఖీ చేశారు. పిల్లల ఎదుగుదలకు ఆరోగ్యంగా ఉండేలా పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతతో పాటు మంచి ఆహారాన్ని అందించాలని పేర్కొన్నారు. పోషకాహార చాపల తండా అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ పిల్లల తల్లులకు సర్పంచ్ చేతుల మీదుగా గ్రుడ్లు, బాలమృతం వంటి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ ఆర్. నీరజ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదల కోసం పాస్టికారమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంతో ఉపయోగమన్నారు. పిల్లల ఎదుగుదలకు ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఎప్పటికప్పుడు ఉంచుకోవాలని పిల్లల తల్లులకు సూచించారు. భోజనంకు ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని అనంతరం భోజనం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సెంటర్ నుండి అందజేస్తున్న గుడ్లను ప్రతిరోజు తినిపించాలని గర్భిణీ స్త్రీలు రోజు ఒక గుడ్డు చొప్పున తినాలని, సెంటర్ కు వచ్చి రోజు పాలు భోజనం చేసి వెళ్లాలని అవగాహన కల్పించారు. అనంతరం సెంటర్లో బాలింతలకు పిల్లల తల్లులకు బాలమృత ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ , బాలింతలు, పిల్లల తల్లులు కిశోర బాలికలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

సర్పంచ్ పేర్ల లలిత

సంగెం మార్చి 10 విజన్ ఆంధ్ర : పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి వేయించాలని సర్పంచ్ అన్నారు. మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ పేర్ల లలిత రమేష్ తో కలిసి పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ లలిత మాట్లాడుతూ పశువుల ఆరోగ్య సంరక్షణ దృశ్య పశు పోషకులు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. అనంతరం పశు వైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ రైతులందరూ తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకొని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పశువులను ప్రతి రోజు శుభ్రం చేయాలని, పశువులకు గాలి కుంటు వ్యాధి ఒకదాని నుండి మరొకదానికి వ్యాప్తి చెందుతుందని కావున పశువులకు తక్షణమే గాలికుంటి వ్యాధి టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆగపాటిరాజు పశు సంవర్ధక శాఖ సిబ్బంది వి ఎల్ ఓ వేణు,, శ్రీనివాస్ పశుకాపరులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్-మత్తు పదార్థాల అడ్డుకట్టపై అవగాహననిర్వహించిన

ఈగిల్ ఫోర్స్ డీఎస్పీ అధికారి పి. శంకర్ యాదవ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. రాజగోపాల్

పర్వతగిరి మార్చి 10 ఆంధ్ర): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా విద్యార్థులకు పాఠశాలలో డ్రగ్స్‌కు అడ్డుకట్టపై అవగాహన కార్యక్రమంపిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈగిల్ ఫోర్స్ తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమం పర్వతగిరి చింత నెక్కొండ కొంకపాక ప్రభుత్వ పాఠశాలల్లో కల్లెడ ఆర్ డి ఎఫ్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగిల్ ఫోర్స్ డీఎస్పీ అధికారి పి. శంకర్ యాదవ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈగిల్ ఫోర్స్ డీఎస్పీ అధికారి పి. శంకర్ యాదవ్, మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, ఆరోగ్యంపై మరియు భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాల గురించి వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా పాఠశాల యాజమాన్యానికి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహకంగా కొన్ని ఆట వస్తువులు కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టీ. వెంకటస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.